

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1
వరంగల్
హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి
జనగామ, మహబూబాబాద్
ములుగు
ఆదివారం 01 జనవరి 2023



నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల నజర్

బేఖాతర్ చేస్తే చర్యలు తప్పవు...డీజేలకు నో పర్మిషన్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023వ సంవత్సరానికి స్వాగతం పలకడానికి నగర ప్రజలు సమాయత్తమవుతున్నారు. ఒకవైపు ఆధ్యాత్మి క కార్యక్రమాలు, మరోవైపు విందులు, వినోదాలకు ప్రజలు సంసిద్ధులవుతున్నారు. ఆధ్యాత్మికంగా నడుచుకునే వారంతా దేవాలయాలు, చర్చ్‌లలో ప్రత్యేక ప్రార్ధనలకు సన్నద్ధమవుతుండగా, విందులు, వినోదాలు చేసుకోవడానికి సిద్ధమయ్యేవారంతా వైన్స్, హెూటళ్లు, రెస్టారెంట్లకు బారులుతీరారు. కాజీపేటలోని ఫాతిమా కెథిడ్రల్ చర్చి, హన్మకొండ సెంటినరీ బాప్టిస్టు చర్చి, వరంగల్ క్రిష్టియన్ కాలనీలోని సిబిసి చర్చి, చింతల్‌లోని సిఎస్‌ఐ చర్చి, కాజీపేటలోని సిఎస్‌ఐ చర్చి, జెరుసలేం బాప్టిస్టు చర్చి, రివైవల్ క్రిష్టియన్ సెంటర్, ఎక్లేషియా మినిస్ట్రీస్, దేశాయిపేటలోని సిఎస్‌ఐ చర్చి, సిబిసి చర్చిలలో అర్ధరాత్రి ప్రార్ధనలకు పెద్ద ఎత్తున క్రైస్తవ విశ్వాసులు చేరుకొని నూతనసంవత్సర వేడుకలలో ప్రార్ధనాయుతంగా పాల్గొన్నారు. ఇదిలా వుంటే విందులు, వినోదాల పేరిట ఇతరులకు ఇబ్బంది కలుగకుండా వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి.రంగనాథ్ ఇప్పటికే పలు సూచనలు చేశారు. నియమ, నిబంధనలను భేఖాతర్ చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పరీక్షలను 50 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు సైతం పేర్కొన్నారు. త్రిబుల్ డ్రైవింగ్, డీజె సౌండ్‌కు అనుమతి లేదని పోలీసు కమిషనర్ ఇప్పటికే స్పష్టం చేశారు. నియమ, నిబంధనలను భేఖాతర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నూతన సంవత్సర వేడుకలకు వరంగల్ నగరంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒకవైపు ఆధ్యాత్మికం, మరోవైపు విందు, వినోదం కార్యక్రమాలకు నగరవాసులు పెద్దపీట వేస్తున్నారు. ఇందులో భాగంగానే నగరంలోని హెూటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, వైన్స్ బిజీబిజీగామారాయి. వినియోగదా రులను ఆకర్షించడానికి విద్యుత్ వెలుగులతో ఏర్పాట్లు చేశారు. వ్యాపార సముదా యాలు, వైన్‌షాపులు కిక్కిరిసిపోయాయి. మందుపార్టీలకు అధిక ప్రాధాన్యతని స్తుండడంతో వైన్స్‌అమ్మకాలు భారీగా పెరుగనున్నాయి. ఇదిలావుంటే బేకరీలు కేక్ బాక్స్‌లతో నిండిపోయాయి. పెద్దసంఖ్యలో వినియోగదారులు నూతన సంవత్సరం కేక్ కట్టింగ్‌లకు ప్రాధాన్యతనిస్తుండడంతో బేకరీలు సైతంబిజీగామారాయి. నూతన సంవత్సరం 2023కు స్వాగతం పలకడానికి రెస్టారెంట్లు, హెూటళ్లు ముస్తాబయ్యాయి.

ఒకవైపు ఆధ్యాత్మికం.. మరోవైపు విందులు, వినోదాలు..

వరంగల్ నగరంలో కొత్త సంవత్సరం వేడుకలకు వరంగల్ నగరవాసులు సన్నద్ధమవుతున్నారు. నగరవాసులను ఆకర్షించడానికి వ్యాపారులు ఆకర్షణీయమైన ప్యాకేజీలు ప్రకటించారు. వైన్స్, రెస్టారెంట్లు, హెూటళ్లు, బేకరీలు, వ్యాపార సముదాయాలు పెద్దఎత్తున కొత్త సంవత్సర వేడుకల సంబురాలు జరుపుకోవడానికిఏర్పాట్లుచేశాయి. పాల్గొనడానికి ప్రజలు సైతం సమాయత్తమయ్యా రు.

చర్చిలలో అర్ధరాత్రి ప్రార్ధనలు

వరంగల్ నగరంలోని పలు ప్రసిద్ధమైన చర్చిలలో అర్ధరాత్రి ప్రార్ధనలలో పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొననున్నారు. 2022కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2023కు స్వాగతం పలుకుతూ ప్రార్ధనా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నారు. కాజీపేటలోని ఫాతిమా కెథిడ్రల్ చర్చిలో అర్ధరాత్రి దివ్యబలిపూజను బిషప్ డాక్టర్ ఉడుమల బాల సమర్పించనున్నారు, హన్మకొండ సెంటినరీ బాప్టిస్టుచర్చిలో సీనియర్‌పాస్టర్ నిరంజన్‌బాబు ప్రార్ధన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. వరంగల్ క్రిష్టియన్ కాలనీలోని సిబిసి చర్చి, చింతల్‌లోని సిఎస్‌ఐ చర్చి, కాజీపేటలోని సిఎస్‌ఐ చర్చి, జెరుసలేం బాప్టిస్టు చర్చి, రివైవల్ క్రిష్టియన్ సెంటర్, ఎక్లేషియా మినిస్ట్రీస్, దేశాయిపేటలోని సిఎస్‌ఐ చర్చి, సిబిసి చర్చిలలో అర్ధరాత్రి ప్రార్ధనలకు పెద్ద ఎత్తున క్రైస్తవ విశ్వాసులు చేరుకొని నూతన సంవత్సర వేడుకలలో ప్రార్ధనాయుతంగా పాల్గొన్నారు.


రాత్రి 9 గంటల నుండి తెల్లవారి 3 గంటల వరకు తనిఖీలు..

నిబంధనలను పాటిస్తూ నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి.రంగనాథ్ కమిషనరేట్‌లోని ప్రజలకు సూచించారు. 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ రానున్న 2023 సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలికే వేళ ప్రజలు జాగ్రత్తలు, నియమ, నిబంధనలు పాటించాలని కోరారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రి 9.00 గంటల నుండి మరుసటి రోజు తెల్లవారి జాము 3.00 గంటల వరకు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడానికి చర్యలు తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలకు సంబంధించి త్రినగరాల్లో 50కిపైగా వాహన తనిఖీ పాయింట్లను ఏర్పాటు చేశారు. మద్యం సేవించి వాహనం నడిపినా, మైనర్లు వాహన డ్రైవింగ్ చేసినా కేసులు పెట్టడానికి పోలీసు అధికారుల. త్రిబుల్ రైడింగ్, అతివేగంగా వాహనాలను నడపడంతోపాటు సైలెన్సర్ తొలగించి వాహనాలను నడపడం వంటి చర్యలకు పాల్పడితే చర్యరీత్యా చర్యలు తీసుకోవడానికి ఇప్పటికే పోలీసు కమిషనర్ అధికారులకు ఆదేశాలిచ్చారు. వాణిజ్య సముదాయాలు నిర్దేశించిన సమాయానికి మూసివేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. డీజేలు, ఇతర శబ్ద కాలుష్యాన్ని ఏర్పరిచి ఇతరులకు ఇబ్బంది కలిగించే వాటికి అనుమతి లేదు. కోవిడ్ కొత్త వేరియంట్ ప్రమాదం పొంది వున్నందున బహిరంగ ప్రదేశాల్లో, ప్రధాన రోడ్డు మార్గాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోరాదని సూచించారు. కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకలను ఇండ్లల్లోనే కుటుంబసభ్యులతో కలిసి జరుపుకోవాలని సూచించారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో మిర్చి కొనుగోలు కేంద్రాలు

కళ్లాల వద్దనే కాంటాలు..వారం రోజుల్లో చెల్లింపులు

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

తొట్ట తొలిసారిగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థచే ప్రభుత్వం మిర్చి కొనుగోలు కేంద్రాలను ఈ యేడాది నుంచి ప్రారంభించబోతుందన్నారు. ఈ మేరకు నియోకవర్గంలో అన్ని మండలాలలో మిర్చి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. తేజా రకం మిర్చిని కళ్లాల వద్దనే కొనుగోళ్లు చేస్తారని దీనివల్ల మార్కెట్‌కు తరలించే అదనపు రవాణ, కమీషన్, శ్రమ తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, కళ్లాల వద్దనే కాంటాలు చేపట్టి సరైన మార్కెట్ ధర కూడా అక్కడే నిర్ణయిస్తారని తెలిపారు.చెన్నారావుపేట, దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ మండలాలో తేజా రకం మిర్చి సాగు అయిందని కళ్లా ల వద్దనే క్వాలిటి పారామీటర్‌ల ప్రకారం గ్రేడింగ్ ఆధారంగా కొనుగోలు సాగుతాయన్నారు.వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లోని ఐదు రోజుల ముందు ధరను ప్రామాణికంగా తీసుకొని ధరను కేటాస్తారన్నారు. ముందుగా ఆయా మండలాలలో జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్‌లు, అసిస్టెంట్ మేనేజర్‌లు, క్షేత్ర స్థాయి సిబ్బంది తేజా రకం మిర్చి సాగు చేసిన రైతుల వివరాలను సేకరిస్తారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహించిన తీరులోనే మిర్చికొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ ఆజామాయిషీతో కొనసాగుతాయన్నారు. కాంటాలు అయిన వారంలో రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తుందన్నారు. తొలత ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ కొనుగోళ్ల కేంద్రాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు అధికారులు పూర్తి స్థాయి సహకారం అందించాలన్నారు.రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూతన డీజీపీని కలిసిన వరంగల్ సీపీ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన అంజనీకుమార్‌ను వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఈ మేరకు ఆయన నూతన డిజిపికి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను నూతన డిజిపికి సీపీ వివరించారు.

ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రశాంతత

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ-సుబేదారి

ఒకప్పటి పార్కుల పరిస్థితిని నేటి పార్కుల పరిస్థితిని గమనిస్తే అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని, వాకర్స్ కు అనుగుణంగా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సుబేదారి తార గార్డెన్లో జరిగిన జిల్లా స్థాయి ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ అవార్డ్స్ అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే అన్ని పార్కుల వాకర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో వాక్ ,టాక్ కార్యక్రమం ద్వారా సందర్శిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం నృత్య ప్రదర్శన ద్వారా అలరించిన చిన్నారులను ఈ సందర్భంగా అభినందించారు. కొత్త సంవత్సరం సందర్భంగా పార్కులలో ప్లాస్టిక్ నిషేధంపై అసోసియేషన్ ద్వారా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 303 గవర్నర్ కొండ్ర నర్సింహా రావు,ఓరుగల్లు వాకర్స్‌అసోసియేషన్ అధ్యక్షులు పెరుకారి శ్రీధర్ రావు,ఏరియా వైస్ ప్రెసిడెంట్ జంగా గోపాల్ రెడ్డి,కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, రీజనల్ కో ఆర్డినేటర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యా ప్రమాణాలు పెంచాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతివిద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. శనివారం ప్రగతిభవన్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలలోచదువుతున్న విద్యార్థుల హాజరు విద్యా ప్రమాణాలపై విద్యాశాఖ అధికారుల తో, సిఆర్‌పిఎలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు శాతం ఎప్పటికప్పుడు అందించడంలో జరుగుతున్న జాప్యం పట్ల అసంతృప్తివ్యక్తం చేశారు. 2023 జనవరి 2 నుంచి జిల్లాలోని ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థుల హాజరు శాతం ప్రతిరోజు ఆన్ లైన్ ద్వారా వెంటనే తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలకు హాజరుకాని విద్యార్థుల పై స్థానిక ప్రజాప్రతిని ధులు, పంచాయతీ సిబ్బంది సహకారంతో ఫాలో అప్ చెయాలని, విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఇంకా పై హాజరు వివరాలు ప్రతి రోజు అటెండెన్స్ యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, విద్యా ప్రమాణాల పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

ప్ర స్తుత సమాజంలో సాంకేతి కత పెరుగుతుందని, దాని వినియోగిస్తూ విద్యా ప్రమాణాలు పెంచాలని, పిల్లలకు వినూత్న పద్ధతులను అవలంబిస్తూ పాఠ్యాంశాలు వివరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను వాట్సప్ ద్వారా తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ పేర్కొన్నారు.

సీఎస్ఆర్ కింద పాఠశాల లకు మంజూరు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ లో వినియోగం పై కలెక్టర్ ఆరాతీశారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించు కుంటూ మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద కొన్ని ప్రైమరీ పాఠశాలలకు ఆంగ్ల పదాలను స్మార్ట్ టీవిలో యాప్ ద్వారా బోధించడం జరుగుతుందని, అదే విధంగా ఆసక్తి గల ప్రైమరీ పాఠశాలలు ప్రతిపాదనలు అందిస్తే వెంటనే తన నిధుల నుంచి ప్రత్యేకంగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 28 పాఠశాల కాంప్లెక్స్ లలో జనవరి 26 నాటికి ల్యాప్ టాప్ లు పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఈఓ రాజేందర్, ఎంఈఓలు, హెచ్‌ఎంలు , సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలి

అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

జిల్లా అదనపు ఎస్పీ వి.శ్రీనివాసులు

నవతెలంగాణ-భూపాలపల్లి

బాలల సమస్యలు లేని ఆదర్శ జిల్లాగా జయశంకర్ లపల్లి జిల్లాను తీర్చిదిద్దాలని, అందుకోసం అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లాఅదనపు ఎస్పీ వి.శ్రీనివాసులు కోరా రు . 2023వ సంవత్సరం జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ తొమ్మిదవ విడత ప్రత్యేక కా ర్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పోలీసు కార్యాల యంలో శనివారం పోలీసు, మహిళ, శిశుసంక్షేమ శాఖ తరపున జిల్లా బాలల పరిరక్ష ణ విభాగం, కార్మిక శాఖ, విద్య శాఖ తదితర శాఖల అధికారులు, సిబ్బంది తో సమన్వయ సమావేశాన్ని అదనపు ఎస్పీనిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ... ఒక ఐఎస్ఐ, నలుగురు పీసీలు, డిసిపియు సిబ్బంది, సహాయ కార్మిక అధికారి, రెవెన్యూ అర్.ఐ, చైల్డ్ లైన్ సిబ్బందితో కలిపి జిల్లాలో డివిజన్ స్థాయిలలో రెండు బందాలను ఏర్పాటు చేశామని, ఈ బందాలు జిల్లాలో తప్పిపోయిన, పారిపోయిన బాలబాలికలను, బాల కార్మికులను, బిక్షాటన చేసే పిల్లలను, అక్రమ రవాణా గురైన పిల్లలను గుర్తించి, బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పర్చి, నిరాశ్రయులైన పిల్లలకు వివిధ స్వచ్ఛంద సంస్థలు లేదా ప్రభుత్వ బాల సధనాల్లో ఆశ్రయం కల్పిస్తుందని, తద్వారా వారికి బంగారు భవిష్యత్తు అందించవచని సూచించారు. గత సంవత్సరం 2022 లో 52 మంది బాల బాలికలను కాపాడినట్లు తెలిపినారు. అంతేకాకుండా, చదువు కోవాలనే ఆసక్తి ఉన్న పిల్లలకు డిసిపియు అధ్వర్యంలో చదువు చెప్పించడం జరుగుతుందని, అంతేకాకుండా ఆసక్తి ఉన్న పిల్లలకు వత్తి విద్య కోర్సుల్లో కూడా శిక్షణను ఇప్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు కే.దామోదర్, సహాయ కార్మిక అధికారి వినోద, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.హరికష్ణ, సఖి కోఆర్డినేటర్ గాయత్రి, ఎస్సై ఊర్మిళ, బాలల పరిరక్షణ అధికారులు రాజ కొమురయ్య, వెంకటస్వామి, లీగల్ ఆఫీసర్ మోహినొద్దిన్, అవుట్ రీచ్ వర్కర్ సోషల్ కుమార్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి


జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసే దిశగా అధికారులు అవసరమైన తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు , అవసరమైన స్థలాల ఎంపిక పై తహసిల్దార్ లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాల పల్లి జిల్లాలో మొత్తం 241 గ్రామాల్లో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 212 గ్రామాల్లో సంబంధిత స్థలాలను ఎంపిక చేసామని, మరో 20 చోట్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, 9 చోట్ల స్థలాలు ఎంపిక చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో యువకులు, విద్యార్థులకు మానసిక శారీరిక ఎదుగుదల కోసం క్రీడా ప్రాంగణాలు ఉపయోగపడతాయని, వీటి కోసం కనీసం 1 ఎకరం భూమి గుర్తించాలని కలెక్టర్ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు ఇబ్బందులు ఎదురైతే , వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎలాంటి సమస్యకైనా పరిష్కారం ఉంటుందని, దాని కోసం కషి చేయాలని సూచించారు. తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో ఇబ్బందులు ఎదురవుతున్న గ్రామాలలో ప్రత్యేక దష్టి సారించి 15 రోజులో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని తహసిల్దారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల అదుపులో పోలీసులు సఫలం : ఎస్పీ జె.సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

నేరాలఅదుపులోజిల్లాపోలీసులు సఫలమ య్యారని ప్రజల రక్షణ, పోలీసుల ధ్యేయంగా జిల్లా పోలీసులు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె.సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీసు వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికాలంగా జిల్లా పోలీసుల విజయాలు, సేవలు, నమోదైన కేసుల గణాంకాలను తెలిపారు. ప్రాణహిత పుష్కరాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసులు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారని, అలాగే గోదావరి వరదల సమయంలో పోలీసు అధికారులు, సిబ్బంది అహర్నిశలు పనిచేశారని పేర్కొన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పలిమెల మండలంలో గోదావరి వరద పరివాహప్రాంతాలకు అండగా నిలిచామన్నారు. అంతేకాకుండా జిల్లాలో మావోయిస్టులు ఎలాంటి హింసాత్మక సంఘటనలకు దిగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

జిల్లా వార్షిక నేర నివేదిక....

మోటార్ వెహికల్ యాక్ట్ -34530 కేసుల్లో రూ.1,03,51,315, డ్రంక్అండ్‌డ్రైవ్ -776 కేసుల్లో 74 మంది నిదితులను కోర్టు ముందు హాజరుపరిచారు. రోడ్డు ప్రమాదాలు-165 కేసుల్లో 73 మంది చనిపోగా, 161 మంది గాయపడ్డారన్నారు. **గేమింగ్ యాక్ట్ కేసులు :** 39 నమోదు కాగా రూ. 2,71,985 నగదు స్వాధీనం చేసుకుని 294 మంది నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు. ఎక్సైజ్-6 కేసులు నమోదు అవగా, 55 లీటర్ల గుడుంబా, 3185 కేజీల నల్లబెల్లం, 12 కేజీల పటిక, 6 వాహనాల స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఐడి లిక్కర్- 161 కేసుల్లో 1779 లీటర్ల మద్యం, 71,750విలువ, 4బైక్‌లు స్వాధీనం. లోక్ అదాలత్‌లో 104 కేసుల్లో రాజీపడగా, 26 మంది నేరం ఒప్పుకోగా, జరిమానా విధించడం జరిగిందన్నారు. 269 నాన్ బెయిలబుల్ వారెంట్ లు జారీ చేయడం జరిగింది. 818 పెట్టి కేసులు నమోదు చేశారన్నారు. 9 గంజాయి కేసుల్లో రూ.1, 02,000 విలువ గల 8 కేజీల ఎండు గంజాయి, 24 మంది నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. 67 పీడీఎస్ రైస్ కేసుల్లో1692 క్వింటాళ్ల రైస్ సీజ్‌చేసి 101 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 21 మందిపై సస్పెక్ట్ షీట్స్, 16 మందిపై రౌడీ షిట్స్ ఓపెన్ చేయడం జరిగింది. జిల్లాలో మొత్తం 69 దొంగతనాలు జరగ్గా, 37 కేసు లను చేధించారు. మొత్తం దొంగిలించబడిన సొత్తు విలువ రూ.45, 22, 726, ...రికవరీ రూ. 15, 72,830, రికవరీ 35%, చేదించిన కేసులు 54 %.... జిల్లాలో డయల్ 100 కాల్స్ కి ఫోన్ చేసిన బాధితుల దగ్గరికి సత్వరంగా నాలుగు నుంచి ఐదు నిమిషాల లోపే పోలీసు సిబ్బంది హాజరయ్యారు. 1877 ఈ పెట్టీ కేసులు నమోదు అయ్యాయన్నారు.

ఈ సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 1401 కొత్త సీసీ కెమెరాలు ప్రారంభం కాగా, వాటిని డిస్ట్రిక్ట్ కమాండ్ అండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఒక కంట్రీ మెయిడ్ పిస్టల్ తో పాటు, రెండు లైవ్ రౌండ్ బుల్లెట్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఈ సంవత్సరంలో అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా, మర్డర్ కేసులో జీవిత కారాగార శిక్ష, పట్టపగలు దోపిడీ కేసులో 10 నెలలు జైలు శిక్ష, అత్యాచారం కేసులో నాలుగు నెలలు జైలు శిక్ష పడ్డాయని వివరించారు.

బిల్లులు రాక ఉపసర్పంచ్ ఆత్మహత్య

నవతెలంగాణ-కాటారం

ప్రభుత్వ పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో మనస్థాపన చెం దిన ఓ ఉపసర్పంచ్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం మండలంలోని చిదినేపల్లిలో శనివారం చోటు చేసుకుంది. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం చిదినేపల్లికి చెందిన బాలినేని తిరుపతి 2019లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్‌గా గెలిచి ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో రైతువేదిక నిర్మాణం కోసం రూ.11 లక్షల వరకు వెచ్చించి నిర్మించడంతో పాటు వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు.

ఈ క్రమంలోనే పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కొన్ని నెలల క్రితం బాల్నేని తిరుపతి భార్య కూడా ఆర్థిక సమస్యలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తిరుపతి మృతితో ఇద్దరు కుమార్తెలు అనాథ లుగా మారారు. ఉపసర్పంచ్ ఆత్మహత్యకు పాల్పడడంతో చిదినేపల్లి విషాదం చోటుచేసుకుంది.

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా 'నవ తెలంగాణ'








నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవ తెలంగాణ విశిష్ట కథనాలు అందిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కొనియాడారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవతెలంగాణ 2023 నూతన క్యాలెండర్ ను అవిష్కరించి, విలేకరులకు ప్రజాప్రతినిధు లకు పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధి కారులు, ప్రజాప్రతినిధుల దష్టికి తీసు కువస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వార దిగా నిలుస్తుందన్నారు. నవ తెలంగాణ తనదైన ఒరవడిలో వార్తలను ప్రచురిస్తూ అందరి మన్ననలను పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, జిల్లా ఇన్చార్జి సాధన పల్లి సుధాకర్, మున్సిపల్ చైర్మన్ వెంకటరాణి సిద్దు, వైస్‌చైర్మన్ కొత్త హరిబాబు, ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, ఘనపురం మండల అధ్యక్షుడు పోలుసాని నరసింహారావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కళ్లెపు రఘుపతిరావు, తాళ్లపెల్లి భాస్కర్‌రావు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ భవేష్ మిశ్రా..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అదరపు కలెక్టర్ టిఎస్ దివాకర లు వేర్వేరుగా నవతెలంగాణ 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఏవో మహేష్ బాబు నవ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ నవ తెలంగాణ గణపురం రిపోర్టర్ దూలం కుమారస్వామి తదితరులున్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2
వరంగల్, హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం 01 జనవరి 2023


అజర ఆసుపత్రిలో హెల్త్ చెకప్ స్కీం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజలకు మరిన్ని వైద్యసేవలను అందుబాటులో తీసుకువచ్చేందుకు హెల్త్ చెకప్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు అజరా ఆసుపత్రి యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తం బాడీ చెకప్ కోసం సాధారణంగా రూ.17420లు చార్జీ చేస్తుండగా ములుగు రోడ్డులోని అజరా ఆసుపత్రిలో ఈనెల 2 నుండి 31 వరకు 71 శాతం డిస్కౌంట్ ఇస్తూ రూ.4999లకే అన్ని పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు సమీప జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 0870-29595551 0870-2950555, 9391009701/02 లలో సంప్రదించాలని కోరారు.

బీజేపీ ధర్నా రాస్తారోకో



నవతెలంగాణ-ఎల్కతుర్తి

అయ్యప్పస్వామి గురించి, హిందూ దేవుళ్ళ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడిన బైరి నరేష్ అనే ద్రోహిని వెంటనే అరెస్టు చేసి పిడియాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ, ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో చేసి స్థానిక పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జనగాని కిష్టయ్య, దామెరా ఎంపీటీసీ గొర్రె ఆదం, పార్టీ మండల ఉపాధ్యక్షులు చిదురాల వెంకటేష్, యార సదానందం, కిసాన్ మోర్చా నాయకులు ఎర్రోళ్ల రాజు, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు స్వాతి, నాంపల్లి మమత, నాంపల్లి అశోక్, డాక్టర్ దేవేందర్ రెడ్డి, నార్లగిరి వెంకటేష్, కడారి సురేందర్, పూజారి రవీందర్, అంచనగిరి వెంకట్,పాటి భగవాన్‌గౌడ్, అర్జున్, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

సిద్ధార్థలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని సిద్ధార్థహై స్కూల్‌లో శనివారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు కేకులు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసి ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండం కరుణాకర్ రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్ గౌడ్, వీరాచారి, భద్రు, వెంకటేశ్వర్లు, గణేష్, వల్లవేణు, నవీన్, ప్రదీప్ కుమార్, విష్ణు. సుకన్య, సజన, స్వప్న, గీత రజిత, రమాదేవి, రోజా, పద్మ ,స్రవంతి ,దివ్య జ్యోతి, కవిత, కొండపర్తి కృష్ణమోహన్, కుమార్, పొన్నం రమేష్, అల్లంనేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

హిందువులు ఆరాధ్యదైవంగా భావించే అయ్యప్ప స్వామిపై హిందు దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ అనే వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని ఇల్లందా, కట్ర్యాల గ్రామాల్లో అయ్యప్ప స్వాములు జాతీయ రహదారిపై ధర్నా రాస్తారో ఒక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో బావా స్వేచ్ఛ ఉన్నదని ప్రతి ఒక్కరు హిందు దేవి దేవతలపై, భారతీయ సంస్కృతి సంప్రదాయలపై ఇష్టానుసారం మాట్లాడితే హిందువులు సహించారన్నారు. మెజారిటీ హిందు జనాభా ఉన్న ఈ దేశంలో ఇతర మతాలను గౌరవించే గొప్పమనసుగల దేశం భారతదేశంలో ఎదిపడితే అదిమాట్లాడుతం అంటే దేశ సరిహద్దులు దాటే వరకు తరిమికొడతామన్నారు. బైరి నరేష్ చేసినటువంటి వాక్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బానోతు వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించి న సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యారా ప్రశాంత్ హాజరై స్వతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 8 ఏళ్ల గడిచినప్పటికీ విద్య వ్యవస్థలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యారని అన్నారు. విద్యావ్యవస్థను నాశనం చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించి లాభాలు అర్జించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. విద్యావ్యతిరేకం విధానాలపై విద్యార్థులంతా ఏకమై ఈ ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన పురవీధులు



నవతెలంగాణ-ఆత్మకూర్

ధనుర్మాసంలో మాల దీక్షలో భాగంగా శ్రీ వెంకటేశ్వర దీక్షదారుల ఆధ్వర్యంలో శనివారం వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల మాధవాచార్యుల నేతత్వంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయం నుండి ఉదయం 5 గంటల నుండి గ్రామంలోని పురవీధుల్లో గోవింద నామస్మరణతో నగర సంకీర్తన చేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు టింగిళికారి సత్యనారాయణ, పరికరాల వాసు, పాపని రవీందర్, పెరుమాండ్ల బిక్షపతి, ఆత్మకూరు రవీందర్, వెంకటేశ్వర దీక్షదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు .శనివారం ఛలో ప్రగతి భవన్ కార్యక్రమానికి వెళ్లకుండా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కటకం అశోక్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషీ, వార్డ్ మెంబర్ మేసినేని రవిచందర్, సోహెల్, ప్రణయ్‌ని మహాదేవపూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలిస్ స్టేషన్ కి తరలించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం వారిని గొంతు నొక్కుతున్నారని వారు ఆరోపించారు.

అగ్రకులాల పాలనను అంతమొందించడానికి స్వరాజ్య యాత్ర

నవతెలంగాణ-కాటారం

అగ్రకులాల పాలనను అంతమొందించాలని దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. శనివారం కాటారం మండలంలోని బూడిదపల్లి, దేవరాంపల్లి, శంకరంపల్లి నుండి కాటారం మండల కేంద్రానికి చేరుకున్న స్వరాజ్య పాదయాత్రల సందర్భంగా గ్రామాల్లో డిఎస్పీ జెండాలు ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బలిపీఠం ఎక్కింది బీసీ, ఎస్సీ, ఎస్టీలు అయితే అధికారాన్ని అనుభవిస్తున్నది రెడ్డి, వెలమలని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సబ్బండ కులాల వాటా ఎంత అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ భూ భాగమంతా అణగారిన అట్టడుగు వర్గాలకు స్వరాజ్య పాదయాత్ర ద్వారా ఓటు చైతన్యాన్ని, రాజకీయ విద్యను నేర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, బీసీ సంక్షేమ సంఘం మంథని ఇంచార్జ్ డి .కుమార్, కాటారం మండల అధ్యక్షులు శ్రీనివాస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యకై ఉపాధ్యాయులు కృషి చేయాలి

టీపీటీఎఫ్ డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణలో డీఈవో అబ్దుల్ హై



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో 2023 నూతన సంవత్సర డైరీ , క్యాలెండర్ జీవో పుస్తకాలను జిల్లా విద్యాధికారి డాక్టర్ అబ్దుల్ హై చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల్లో గుణాత్మక విద్యను పెంపొందించడానికి టిపిటిఎఫ్ కార్యకర్తలు కృషి చేయాలని ,విద్యారంగా అభివృద్ధికై టీపీటీఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నూతన సంవత్సరంలో రాబోయే పరీక్షలలో రాష్ట్రంలో మన జిల్లాను మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సన్నెబోయిన తిరుపతి , రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, అన్నారెడ్డి ,చక్రు నాయక్ ,కుమారస్వామి జిల్లా కార్యదర్శి చందుపట్ల రాజేంద్రం, ముకుందరెడ్డి, నాయకులు భీమళ్ల సారయ్య, లకుం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలే ప్రథమ కర్తవ్యం : సీఐ సదన్ కుమార్



నవతెలంగాణ-వర్ధన్నపేట

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వర్ధన్నపేట సీఐ సదన్‌కుమార్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్ధన్నపేట సర్కిల్‌పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణను నిబంధనలు పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. ప్రజల భద్రత, రక్షణ ధ్యేయంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్ధన్నపేట సర్కిల్ పరిధిలో కొత్త సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో సంబరాలను నిర్వ హించుకోవాలని సూచించారు. ఏవైనా సంఘటనలు పునరావతం అయితే పోలీసులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. నూతన సంవ త్సరం వేడుకల సందర్భంగా నేటి నుండి రేపు సాయంత్రం వరకు వర్ధన్నపేట సర్కిల్ పరిధిలో స్పెషల్ డ్రైవ్లు నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి భద్రత పొందాలని ఆకాంక్షించారు.

వేడుకల సందర్భంగా ఎవ్వరూ కూడా ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.పాత నేరస్తులు తస్మాత్ జాగ్రత్త.. ఇప్పటికే పలు నేరాల్లో నిందితులై ఉన్న వారిపై ప్రత్యేక నిఘా ఉందన్నారు . ప్రతి చోట అనుక్షణం నిఘా నేత్రం కనిపెడుతుందని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కోచ్ ఫ్యాక్టరీపై బీజేపీ ద్వంద్వ వైఖరి



కేంద్రంలో అధికారంలో ఉండి ధర్నాలు హాస్యాస్పదం
ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రం తీరని ద్రోహం
సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.శ్రీనివాసరావు

నవతెలంగాణ-హనుమకొండ

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై బిజెపి ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు విమర్శించారు. శనివారం హనుమకొండ బాల సముద్రం లోని సిపిఐ జిల్లా కార్యాలయంలో హనుమకొండ జిల్లాలోని పార్టీ శాఖ కార్యదర్శుల సమావేశం జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉండి జిల్లాలో రైల్వే ప్రాజెక్టులపై బిజెపి చేయడం ధర్నాలు హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తెలంగా ణ రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీతో పాటు బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్శిటీ నెలకొల్పడంలో నిర్లక్ష్యం వహించారని అన్నారు.ఏనాడూ తెలంగాణ రాష్ట్ర అభివద్ధి పట్టని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి న్యాయంగా రావలసిన నిధులను కూడా విడుదల చేయలేదని అన్నారు.బిజెపి నాయకులకు దమ్ముంటే తాము అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కోచ్ ఫ్యాక్టరీతో పాటు రైల్వే పరిశ్రమలు తీసుకురావాలని డిమాండ్‌చేశారు. విభజన హామీలను అమలు చేయడంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు అధిక నిధులను తీసుకు వచ్చి బిజెపి నాయకులు చిత్త శుద్ధి నిరూపించుకోవాలని సూచించారు. కోచ్ ఫ్యాక్టరీ, ఇతర రైల్వే పరిశ్రమల సాధనకు సిపిఐ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితిసభ్యులుఆదరిశ్రీనివాస్,మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి,మద్దెల ఎ ల్లేష్, జిల్లాకార్యవర్గ సభ్యులు ఉట్కూరిరాములు, కర్రే లక్ష్మణ్, దుప్పటి సాంబయ్య, జిల్లా నాయకులు కొ ట్టేపాక రవి, రాస మల్ల దీన, మాలోతు శంకర్ పాల్గొన్నారు.

బేడబుడగ జంగాలపై ప్రభుత్వం చిన్నచూపు : నరసింహులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

బెడ బుడగ జంగాలు దళితులైనప్పటికి ప్రభుత్వం నుంచి అందజేయాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేయకుండా సీఎం కేసీఆర్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని తెలంగాణ బెడ, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు, అధ్యక్షుడు కోడికంటి నర్సింహులు, యూత్ అధ్యక్షుడు సిరివాటి రమేష్ అన్నారు. బీజేహెచ్‌పీఎస్ పురుడు పోసుకొని 20ఏళ్లు పూర్తి చేసుకొని 21 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మండలంలోని రుద్రారం గ్రామంలో శుక్రవారం ఘనంగా వార్షికోత్సవం నిర్వహించి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడెకరాల భూమి, దళితబంధు తదితర సంక్షేమ పథకాలను అమలు చేయకుండా విస్మరించడం బాధాకరమన్నారు. తాముఓట్లు వేసి గెలిపిస్తే ప్రభుత్వం తమను గుర్తించకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి తమకు అమలు చేయాల్సిన సంక్షేమపథకాలు అందించకుంటే బీజేహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్, పస్తం సారంగ పాణి, పస్తం సంపత్, పస్తం గట్టుస్వామి, సిరిగిరి రమేష్, కుమార్, టెకం అశోక్, కళ్లెం మహేష్, టెకంలింగయ్య, శంకర్, కళ్లెం సుధాకర్, టేకం బుచ్చయ్య పాల్గొన్నారు.

సాగులో ఉన్న వారందరికీ పట్టాలివ్వాలి : సీపీఐ ఎంఎల్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని నైనాపాక శివారులో వెయ్యికరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ భూమిలో స్థానికులు స్థానికేతరులు గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్నారు. వీరందరూ భూమిలేని నిరుపేదలు ప్రభుత్వం సర్వే నిర్వహించి వీరందరికీ పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ మండలంలోని నైన్పాక వరికోలుపల్లి కుమ్మరిపల్లి శివారులో సర్వే నెంబర్స్ 441, 440, 442, 443 ఈ సర్వే నెంబర్లలో సాగులో ఉన్న వారిని గుర్తించి నిరుపేదలకు తక్షణమే పట్టాలు వాలని రెవెన్యూ అధికారులను కోరారు. వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు ఆ భూములను పరిశీలించి నిరుపేదలైన లబ్ధిదారులకు సాగులో ఉన్న వారికి పట్టాలు అందించాలని కోరారు.



అధికారులు వెంటనే సర్వే నిర్వహించి ఆభూమిలో సాగులో ఉన్న వారందరికీ పట్టాలు అందజేయాలని లేనిపక్షంలో నిరుపేదల సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు నిరుపేద రైతుల పక్షాన ఉండాలని వారందరికీ భూములకు పట్టాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకునూరి జగన్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో విద్య,ఉపాధి సాధనకై ఉద్యమిద్దాం

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యార ప్రశాంత్



నవతెలంగాణ-నర్సంపేట

విద్యార్థి అమరులు అందించిన స్ఫూర్తితో విద్యా, ఉపాధి లక్ష సాధనకై ఉద్యమించాలని ఎస్ఎస్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. శనివారం పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం,సోషలిజం' లక్ష్యాలతో జెండా ఎగరవేశారు. భద్రకాళి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ ముఖ్యఅతిథిగా కేక్‌కట్ చేశారు. అనంతనం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో యార ప్రశాంత్ మాట్లాడారు. దేశంలోనే విద్యార్థి సమస్యల పరిష్కరించడంలో విశేష పాత్ర పోషించిందన్నారు. విద్యార్థులకు ఉచితమైన విద్య అందించాలని, నూతన విద్యా విధానంపై అనేక ఉద్యమాలు చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. ఈ పోరాటాలలో అనేక మంది విద్యార్థుల నాయకులని కోల్పోయమన్నారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అని నినాదంతో ముందడుగు వేస్తామని తెలిపారు. అధికారంలో ఉన్నటువం టి పాలకులు విద్యా వ్యవస్థను మొత్తం నాశనం చేస్తూ విద్యార్థులకు విద్యను దూరం చేయాలనే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020ను తీసుకొచ్చి దేశంలో విద్యా వ్యవస్థను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. కేంద్రబడ్జెట్‌లో విద్యారంగానికి కనీస నిధులు కేటాయించలేదని, ప్రభుత్వ యూనివర్సిటీల నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు యూనివర్సిటీలను ప్రోత్సహిస్తుందన్నారు. దీనివల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులను చదువులను దూరమౌతున్నారని సంపన్న వర్గాలకే చదువులు అన్న మాదిరిగా పాలకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం విధానాలకు ఎండగడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థులను ఏకం చేసి దీటుగా సమాధానం చెబుతుందన్నారు.

రానున్న రోజులలో విద్యార్థి, యువత రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ మనోహర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను కాపాడుకొనేందుకు ఎస్ఎఫ్ఐ చేపడుతున్న పోరాటాలు స్ఫూర్తి నందిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు కుమ్మరి మహేష్, ఉపాధ్యాయులు, కష్ణ, సాయి, శ్రీనివాస్, కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి నియామకం

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయ ధర్మకర్తల మండలిని నియమిస్తున్నట్లు కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ ఈవో మహేష్ శనివారం పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని తహసిల్దార్, మండల పరిషత్, కాళేశ్వరం గ్రామపంచాయతీ దేవస్థాన కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్ లో నోటీసు అంటించినట్లు తెలిపారు. దేవదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/1987 సెక్షన్15,ఉప సెక్షన్ 1కి లోబడి వంశపారంపర్యం కాని ధర్మకర్తల మండలి నియమించబడునని తెలిపారు.

ఆసక్తి గల అభ్యర్థులు ధర్మకర్త నియామకానికి నోటీసు ప్రచురింపబడిన 20 రోజుల లోపు కమిషనర్ దేవాదాయ ధర్మదాయ శాఖ, జాయింట్ కమిషనర్ హైదరాబాద్, డిప్యూటీ కమిషనర్ వరంగల్ సహాయ కమిషనర్ దేవదాయ శాఖ వరంగల్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పరకాల గడ్డపై బీజేపీ జెండా ఎగురవేస్తాం

మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



నవతెలంగాణ-దామెర

పరకాల గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. దామెర మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023లో జాతీయ కార్యదర్శి సంతోష్ జీ చెప్పినట్లుగా మిషన్ 90 ద్వారా మేము తెలంగాణలో ప్రగతి భవనం పై కాషాయ జెండా ఎగురవేస్తం అన్నారు. తెలంగాణలో మొదటిగా గెలిచే సీటు పరకాల నియోజకవర్గం అని అన్నారు. ప్రభుత్వంపై గత ఎనిమిదేళ్లుగా వ్యతిరేకత ఉందన్నారు 1200 మంది యువకుల ఆత్మ బలిదానాల ద్వారా ఏర్పడ్డ తెలంగాణను వంచనకు గురిచేశారన్నారు. తెలంగాణ వస్తే యువకులకు ఉద్యోగాలు వస్తాయని ఇండ్లు రోడ్లు అభివృద్ధి చెందుతాయని ఎన్నో కలలుగన్నారో వాటిని తుంగలో తొక్కి ఒక కుటుంబపాలన రాజ్యమేలుతున్నదని ఒక నియంత పాలన రాష్ట్రంలో జరుగుతున్నదని ఆయన దుయ్యబట్టారు. అభివృద్ధిలో తెలంగాణ ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పరకాలలో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్‌రెడ్డి మాట్లాడుతూ దామర మండలం ఏర్పడి ఆరేళ్లయినా అభివృద్ధి చెందలేదని ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలు నెలకొల్పలేదని గ్రామానికి గ్రామపంచాయతీ భవనం కూడా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, నియోజకవర్గ ఇంచార్జ్ విజయ్‌చందర్‌రెడ్డి, కన్నెబోయిన రాజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

జాయింట్ కలెక్టర్ శ్రీ వత్స కోట



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శ్రీ వత్సవ కోట తెలిపారు. మండల కేంద్రం లోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో శనివారం నిర్వహించిన వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తోందని వాటిని వినియోగించుకుని ఉన్నత స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక తహసిల్దార్ కోమి అజ్మీరా, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శర్మ, ప్రిన్సిపాల్ సమ్మయ్య ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ పదవీ విరమణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ గా పని చేసి శనివారం పదవీవిరమణ చేసిన సయ్యద్ నజీరా షరీఫ్‌ను బాలుర జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం ఆకులఅశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల లు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తెలుగు ఉపాధ్యాయులు బానోత్ రాజు సన్మాన పత్రం చదివివినిపించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ గుడాల అరుణ, సర్పంచ్ శ్రీపతి బాపు, హెచ్ఎం బొల్లం సతీష్ , రత్న తిరుపతిరెడ్డి , బొమ్మన తిరుపతిరెడ్డి , రషీదాలు హాజరై నజీరాను సన్మానించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-చిట్యాల

అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టు కొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆయ న తెలిపిన ప్రకారం శుక్రవారం మండలంలోని జడలు పేట గ్రామ క్రాస్ రోడ్డు నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను ఆపి పరిశీలించగా ఎలాంటి అనుమతి పత్రా లు లేకుండా నైన్‌పాక గ్రామం వైపు నుండి ఇసుక లోడు చేసుకొని వెళుతున్న ట్రాక్టర్లకు అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న మేకల స్టాలిన్ నేరేడుపల్లి గ్రామం ట్రాక్టర్ డ్రైవర్, బండి సునీల్ ట్రాక్టర్ ఓనర్ నేరేడుపల్లి అను నెంబర్ గల ట్రాక్టర్ వాహనముపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై కష్ణ ప్రసాద్ గౌడ్ తెలిపారు ఈ కేసులో పోలీసు సిబ్బంది సిద్దార్థ లాల్ సింగ్ లు పాల్గొన్నారు.

పనుల్లో వేగం పెంచాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని మండల అభివద్ధి అధికారి నరసింహమూర్తి కోరారు. శుక్రవారం మండల ఎపిఒ విక్రమ్ కుమార్ తో కలిసి కొయ్యూర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో రూ.7.30 లక్షలతో110 మీటర్ల ప్రహరీ గోడ నిర్మాణం, రూ. 7.50 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణ అభివద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగం పెంచాలని గుత్తేదారుకు సూచించారు.అనంతరం పివినగర్ లో ఉన్న మినీ అంగన్‌వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా రికార్డులు తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఉపాధ్యాయులు,అంగన్ వాడి టీచర్ పాల్గొన్నారు.

ఆధార్‌కార్డులు అనుసంధానం చేయాలి



నవతెలంగాణ-మహదేవపూర్


ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో పనిచేస్తున్న కూలీల ఆధార్‌నెంబర్లను నూతన సాఫ్ట్‌వేర్‌లో అనుసంధాన కార్యక్రమాన్ని సత్వరమే పూర్తి చేయాలని ఎంపీడీవో ఎం.శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి క్షేత్రసహాయకులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుత నూతన సాఫ్ట్‌వేర్‌లో ప్రతిఒక్కరి ఆధార్ వివరాలు నమోదు చేయాల్సి ఉన్నందున అన్ని గ్రామాల ఫీల్డ్‌అసిస్టెంట్లు కూలీల ఆధార్‌కార్డులు సేకరించి కార్యాల యంలో అప్పగించాలని ఆదేశించారు.అంతేకాకుండా పనిచేసిన కూలీల వేతనాలు ఆధార్‌కార్డు తో చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన యాప్ అందుబాటులోకి వచ్చినందున గ్రామపంచాయతీలలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పల్లె ప్రకతి వనం, సెగ్రిగేషన్‌షెడ్, స్మశాన వాటిక నిర్మాణాల వంటి వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

పలుగుల ప్రకృతివనాన్ని పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని పలుగుల గ్రామపంచాయతీనిఎంపీడీవో శంకర్ నాయక్ శనివారం సందర్శించి గ్రా మ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి అనంతరం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల క్రింద నిర్మితమైన పల్లె ప్రకతి వనమును, సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠధామం, అంతేకాకుండా రాబోయే హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటు టకు ముందస్తు ఏర్పాటు చేసిన నర్సరీ ప్రదేశమును సందర్శించి పనుల పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. వారి వెంట ఈజీఎస్ ఏపిఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్యలు ఉన్నారు.



ప్రజా సమస్యలపై పోరాడే పత్రిక నవతెలంగాణ

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-నర్మెట్ట



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధి నవతెలంగాణ దినపత్రిక పని చేస్తుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. శనివారం జనగామ నియోజకవర్గంలోని నర్మెట్ట మండలం దొండ్లగడ్డలో తన నివాసంలో 2023 నవ తెలంగాణ నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంకు ప్రజల సమస్యలను తెలియజేసే విధంగా వ్యాసాలు, కథనాలు నిరంతరం వెలుగులోకి చేస్తూ నిత్యం అందుబాటులో ఉంటున్న దినపత్రిక నవతెలంగాణ అని అన్నారు. ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే పత్రిక నవతెలంగాణ అన్నారు. నవతెలంగాణ విలేకరులు నిరంతరం ప్రజా సమస్యలపై మంచి వార్తలు రాసిప్రజల పక్షాన నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యజమాన్యానికి జర్నలిస్టు మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జిల్లా స్టాఫర్ భాస్కర్ సిద్దయ్య నర్మెట్ట మండల రిపోర్టర్ రాజశేఖర్, తరిగోపుల రిపోర్టర్ శ్రీనివాస, మలోతు రాజు. నర్మెట్ట మాజీ సర్పంచ్ సిరిగిరి నర్సయ్య పాల్గొన్నారు.

పత్తి రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు



ఆరుగాలం కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకొని పంటను పండిస్తే దళారులు కుమ్మక్కై రైతు నోట్లో మట్టి కొడుతున్నారని, అయినా పాలకులు పట్టించుకోరా అని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద తొర్రూరు డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రశ్నించారు. శనివారం స్థానిక కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తికి క్వింటాలకు 15000 చెల్లించి రైతులను అప్పుల పాలు కాకుండా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళారీలు అమ్ముకునే సమయంలో రేటు ఎక్కువ పలకటం రైతు మార్కెట్‌కు తీసుకువచ్చి అమ్మితే 5లేదా 6వేలకు కొనటం ఏమిటని ఆయన అన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)తన కొనుగోళ్ళను అన్ని ఏరియాలలో ప్రారంభించలేదని ఆయన ఆరోపించారు. పత్తి రైతులతోపాటు వరి, మొక్కజొన్న, మిర్చి తదితర పంటలు పండించే రైతాంగం గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలవుతున్నారని, ఫలితంగా ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం కౌలు రైతుల ఉనికిని గుర్తించటం లేదన్నారు. ఎంఎస్ స్వామినాథన్ రిపోర్ట్ ప్రకారం ధరలు నిర్ణయించి అమలు చేయాలని ఆయన కోరారు. పడిపోతున్న పత్తి ధరలు అదుపు చేస్తూ రైతాంగానికి నష్టం జరగకుండా రాష్ట్ర ప్ర భుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, లేదంటే పత్తి రైతుల ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం అవుతుందన్నారు. అనంతరం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముందంపల్లి వీరన్న మాట్లాడుతూ రైతు అమ్మబోతే అడవి కొనబోతే కొరివిలా మారిందని, రైతులు, వ్యవసాయ కూలీల కష్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టవా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లెల పాపారావు, పివైఎల్ జిల్లా అధ్య క్షులు ఇరుగు అనిల్, ఈర్ల వెంకన్న, గుగులోతు వెంకన్న, యాకయ్య పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ దినపత్రిక

మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



నిరంతరం ప్రజా సమస్యలపై వార్తలను ప్రచురించే దినపత్రిక నవతెలంగాణ అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు, కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, కేసముద్రం ఎస్ఐ రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మారుతినేని పాపారావు అన్నారు. శనివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడుతూ పత్రికల్లో ఉన్నది ఉన్నట్టుగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని అన్నారు. ప్రతినిత్యం ప్రజా సమస్యలపై, ప్రజల సమస్యలు వెలికి తీసే దినపత్రిక అని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ ముందుంటుందని అన్నారు. రైతులు, కార్మికలు, కర్షకులు, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. సమాజంలో అందరి పక్షాన నిలబడే నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నించే తత్వం ఉన్న పత్రిక అని, తెలంగాణ ఉద్యమంలో నవతెలంగాణ ప్రత్యేక భూమిక పోషించిందని వారు అన్నారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఏర్పడిన పత్రిక నవ తెలంగాణ పత్రికగా వ్యవహరించబడిందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే ఏకైక పత్రిక నవ తెలంగాణ పత్రిక అని అన్నారు. గత ఏడాది మంచి చెడులను మరచి నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ప్రజలందరూ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రాజా, మండల గొల్ల కురుమల సంఘం అధ్యక్షులు జూకంటి కుమారస్వామి, గొల్ల కురుమల సంఘం జిల్లా నాయకులు యారముత్తయ్య, మార్కెట్ సిబ్బంది మల్లయ్య వెంకన్న నవతెలంగాణ కేసముద్రం రూరల్ రిపోర్టర్ శాగంటి శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

ఐద్వా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ రజిత

నవతెలంగాణ-జనగామ



కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో జనవరి 6, 7, 8, 9, తేదీల లో నిర్వహించు 13వ అఖిలభారత జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వాజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.రజిత కోరారు.శనివారం జిల్లా కేంద్రంలో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ నుండి రైల్వే స్టేషన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఉపాధి కరువై చేయడానికి పని లేక మహిళలు ఇబ్బంది పడుతుంటే గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజల నడ్డివిరిచిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కొనలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శిలు పందిళ్ళ కళ్యాణి, మోకు భవాని, జిల్లా కమిటీ సభ్య రాలు బూడిద అంజమ్మ, పట్టణ అధ్యక్షురాలు కొండ వరలక్ష్మి, కమిటీ సభ్యులు నామోజు విజయ్, జి. మానస, సిహెచ్.ప్రభావతి, పావని,టి.అనిత,కే.భవాని, సిహెచ్ సునీత, బి.లక్ష్మి, సత్తెమ్మ, విజయ,సౌందర్య పాల్గొన్నారు.



వరి సాగులో నూతన పద్ధతులు పాటించాలి

వ్యవసాయ శాఖ ఏడిఏ పరుశురాం నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

కూలీల కొరతను నివారించేందుకు వరి పంట సాగులో నూతన పద్ధతులు పాటించాలని పాలకుర్తి డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ అజ్మీర పరశురాం నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని ముత్తారంలో ఆగ్రామ రైతు పొడిశెట్టి స్వామి వరి నాటు యంత్రంతో నాటు వేస్తుండటంతో శనివారం ఏడిఏ పరశురాం నాయక్ సందర్శించి వరి నాటు పద్ధతిని పరిశీలించారు.వరి నాటు యంత్రం పట్ల రైతు స్వామిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా పరశురాం నాయక్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో వరి పంట సాగు ఎక్కువగా ఉండటంవల్ల కూలీల కొరత ఏర్పడిందని తెలిపారు. నాటు వేసేందుకు కూలీలకు ఎకరాకు 6000 ఖర్చు అవుతుందని తెలిపారు. కూలీల కొరతను నివారించేందుకు రైతు స్వామి వరి నాటు యంత్రం వాడడం అభినందనీయమన్నారు. వరి నాటు యంత్రంతో సమయం ఆదా అవుతుందని, ఖర్చు తగ్గుతుందని, ఒక్కరోజు నాలుగు నుండి ఐదు ఎకరాల వరకు వరి నాటు వేయవచ్చని తెలిపారు. వరి నాటు యంత్రంతో ఒక్క ఎకరాకు 2000 ఖర్చు అవుతుందన్నారు. వరి నాటు యంత్రాల పట్ల రైతులు దృష్టి సాధించి కూలీల కొరతతో పాటు, ఖర్చులను తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో చింతం సరిత కుమారి, మహేష్ రైతులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం : ఆర్డీఓ రమేష్



నవతెలంగాణ-తొర్రూరు

సమాజంలో అవసరార్థులకు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆర్డీఓ రమేష్ అన్నారు. శనివారం తొర్రూర్ లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొర్రూర్ బస్టాండ్‌లో ఉచిత షుగర్ నిర్ధారణ టెస్టులు, నితిన్ ఫౌండేషన్ విద్యార్థిని విద్యార్థులకు 30 వేల రూపాయల వ్యయంతో పండ్లు, కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. విశ్రాంతి భవనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించి, 40 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్డీవో రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రక్తదానం మహాదానం అని,రక్తదానం చేయడం వల్ల మరొ కరి ప్రాణాన్ని కాపాడడమే అన్నారు. ఈకార్యక్రమంలో పూర్వపు గవర్నర్ తమ్మెర లక్ష్మీ నరసింహారావు, వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్ ఆర్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు వరప్రసాద్, మహబూబాద్ రెడ్‌క్రాస్ సొసైటీ డాక్టర్లు, రీజియన్ చైర్మన్ రేవూరి వెంకన్న, జోన్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు, రీజియన్ సెక్రటరీ దామెర సరేష్, లయన్ డాక్టర్లు యాదగిరి రెడ్డి, రామ నర్సయ్య రాజు, పూర్వపు అధ్యక్షులు ఎడ్ల వెంకట రెడ్డి, ఎండి యాకుబ్, తమ్మెర వీరభద్ర రావు, రెడ్ క్రాస్ చార్టర్ మెంబర్ తమ్మెర విశ్వేశ్వర్ రావు, క్లబ్ అధ్యక్షులు మాదారపు వేణుగోపాల్, ప్రధాన కార్య దర్శి నాళ్ళ కృష్ణమూర్తి, కోశాధికారి తమ్మి రమేష్, లయన్స్ సభ్యులు మచ్చ సురేష్, బోనగిరి శంకర్, చిదురాల నవీన్ కుమార్, చిదర మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నోడల్ హెచ్ఎం అల్లందాసు బిక్షపతి

నవతెలంగాణ-పెద్దవంగర

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని నోడల్ హెచ్ఎం అల్లందాసు బిక్షపతి అన్నారు. శనివారం అవుతాపురం ఉన్నత పాఠశాలలో పలువురు ఉపాధ్యాయుల మార్గదర్శనంలో బాలసభను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నో బ్యాగ్ డే పాటిస్తూ పుస్తకాలకు స్వస్తి చెప్పి సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగ్గా హెచ్ఎం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుండి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. బాలసభలో విద్యార్థులు లఘు నాటిక, పొడుపు కథలు, కథలు చెప్పడం, పాటలు, పద్యాల పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్, గడ్డం రవి, నర్సింహరావు, సంతోష్ కుమార్, శ్రీనివాస్, సునీత రాణి, పీఈటీ సునీత, రామతార, విద్యార్థులు పాల్గొన్నారు.





12 నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

నియోజక వర్గ పరిధిలోని చాగల్లు గ్రామంలో ఈనెల 12నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు కడియం ఫౌండేషన్ సహకారంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి అన్నారు. శనివారం క్రీడలనుద్దేశించి జిల్లా సంయుక్త కార్యదర్శి తోటకూరి వెంకటేష్ ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, జిల్లా కమిటీ సూచనలతో జనవరి 12,13,14లలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపొందిన జట్లను మొదటి బహుమతిగా కడియం ఫౌండేషన్ సహకారంతో లక్ష, రెండో బహుమతి 50వేలు, 3వ బహుమతి 30 వేలు, నాల్గవ బహుమతి 20వేలు, ఐదవ బహుమతి, ఆరవ బహుమతి పదివేల రూపాయల బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.క్రీడాకారులకు ఆటలు ముగిసేంత వరకు సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని అన్నారు. మరిన్ని వివరాల కోసం 9966868076, 9701949689, 9010255898, 9963863436, 9966638001 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బూర్ల శంకర్, కోతి రాములు, మాజీ జెడ్పీటీసీ రాజేష్ నాయక్, ఎంపిటిసి రజాక్ యాదవ్, సుధాకర్ బాబు, భూక్య రవి, కడియం యువసేన నియోజక వర్గ నాయకులు ఎల్మకంటి నాగరాజు, పొన్న రాజేష్, హఫీజ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు విధిగా టీకాలు వేయించాలి

నవతెలంగాణ-పెద్దవంగర



జీవాలు ఆరోగ్యంగా ఉండేందుకు విధిగా టీకాలు వేయించాలని జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన రాజు యాదవ్, వీఎల్ఓ ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని అవుతాపురం గ్రామంలో జీవాలకు పీపీఆర్ టీకాలువేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూగజీవాలకు సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గద్ద మల్లయ్య యాదవ్, తోటకూరి మల్లేష్, రాసాల రాజు, బోదపెల్లి సతీష్ యాదవ్ పాల్గొన్నారు.

వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులుగా రాజన్న ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా మండలానికి చెందిన మండ రాజన్న ఎన్నిక య్యారు. గత మూడు రోజులుగా ఖమ్మంలో జరుగుతున్న రాష్ట్ర కమిటి సమావేశంలో రాష్ట్ర కమిటీ ఎన్నిక కాగా ఆ కమిటీలో రాజన్నకు స్థానం దక్కింది. మండల కేంద్రానికి చెందిన మండా రాజన్న గత మూడు దశాబ్దాలుగా సిపిఎం అనుబంధ అనేక ప్రజా సంఘాలలో పార్టీ నిర్దేశించిన స్థాయిలో పని చేస్తూ వస్తు న్నారు. ప్రస్తుతం రాజన్న మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాజన్నను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు, సిపిఎం మండల కమిటి సభ్యులు అభినందనలు తెలిపారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, పీఎసీఎస్ చైర్మన్ హరి ప్రసాదరావు



నవతెలంగాణ-తొర్రూరు

బ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వి.రామచంద్రయ్య శర్మ, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో సంఘ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ చంద్రయ్య శర్మ, హరిప్రసాద్ మాట్లాడారు.బ్రాహ్మణుల కోసం పరిషత్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ఏటా రూ.100 కోట్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని గుర్తుచేశారు.ఒక్క తెలంగాణలోనే అర్చకులకు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. వివేకానంద విదేశీ విద్యా పథకం కింద బ్రాహ్మణుల పిల్లలకు విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ, ప్రతినిధులు ఓలేటి వెంకటాచార్యులు,రాకేష్ శర్మ,శివశర్మ, అన్నావఝల రాంబాబు, కొల్లా వజుల రమేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ సేవలు అభినందనీయం : తాసీల్దార్ వినయలత

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారములలో టీఎస్ యుటిఎఫ్ ముందున్నదని, సేవలు అభినందనీయమని తహసీల్దార్ వినయలత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర క్యాలెండర్, స్టిక్కర్ కాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక సేవతో పాటు సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటూ విద్యావికాసానికి పాటుపడుతున్న సంఘంగా టీఎస్ యుటిఎఫ్ సేవలు అభినందనీయమన్నారు. అలాగే మండల నోడల్ ఆఫీసర్ డివిఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ నూతన మెలకువలను పాటించి విద్యారంగంలో వస్తున్న మెలకువలను ఆకలింపు చేసుకోవాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు మాట్లాడతూ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన జీవోను రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మదూరి వెంకటేష్, మండల ప్రధానకార్యదర్శి గుండె కనకయ్య, మహేశ్, సద్గుణాచారి, ఆదేశ్, శ్రీనివాస్, వీర్యానాయక్, యాదగిరి, దినేశ్ కన్నా తదితరులు పాల్గొన్నారు.

సమన్యాయం సత్వర న్యాయం

రేపు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రారంభం-జిల్లా ప్రిన్సిపల్ జడ్జి శైలజ

నవతెలంగాణ-జనగామ



ప్రజలకు సమన్యాయం సత్వర న్యాయం కోసం న్యాయ సేవాధికార సంస్థ అందుబాటులో ఉన్నట్లు జనగామ జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి కె.శైలజ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్జి పాల్గొని మాట్లాడుతూ జనవరి 2వ తేదీన జిల్లా కేంద్రంలోని న్యాయ సముదాయం ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ వుజెల్ బుయాన్ ఆన్లైన్ ద్వారా ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు ఉచిత న్యాయ సలహాలతో పాటు ఉచిత న్యాయం అందుబాటులో ఉండనుందన్నారు. అలాగే లీగల్ అవేర్నెస్ క్యాంపులు విరివిగా నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతిరోజు లోకల్ అదాలత్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు.దీని ద్వారా ప్రజలకు న్యాయం మరింత అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జ్ పి.ఆంజనేయులు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి.పృథ్వి రాజు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.నర్మదాలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గ్రామపంచాయతీ వాటర్‌మెన్ మృతి

నవతెలంగాణ-కొడకండ్ల



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై గ్రామపంచాయతీలో వాటర్ మెన్‌గా పనిచేస్తున్న సున్నపోతు శ్రీనివాస్ (47) మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మధ్యాహ్నం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఉన్నాయి. మండల కేంద్రంలోని శివాలయానికి సంబంధించిన దేవుని ఇనాం మాన్యం కౌలు తీసుకొని ఎస్సారెస్పీ కాలువలో మోటర్ వేసి వ్యవసాయం సాగు చేస్తున్నాడు. శనివారం మోటార్ నడవకపోవడంతో కాలువలోకి దిగి మోటార్ పైకి లాగుతున్న సందర్భంలో విద్యుత్ షాక్ గురై మోటార్‌కు అతుక్కొని అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసుకొని నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు.

వస్త్ర పరిశ్రమ నెలకొల్పాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-చిన్నగూడూరు

జిల్లా కేంద్రంలో వస్త్ర పరిశ్రమ నెలకొల్పి, వలస బాట పట్టిన నేత కార్మికుల బాధలను తీర్చాలని ఉగంపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ నివాసంలో పద్మశాలి జిల్లా సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తా నని హామీ ఇచ్చారు. ఇటీవలే మోకాలికి శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల వెంకన్న ప్రధాన కార్యదర్శి అలవాల రామకృష్ణ, చిన్న గూడూరు మండల అధ్యక్షులు దాసరి నరేందర్, కేసముద్రం మండల అధ్యక్షులు ఊరు కొండ శ్రీరాములు, మరిపెడ మండల అధ్యక్షులు దిగిజార్ల శ్రీనివాస్, కొరివి మండల అధ్యక్షులు దేవరశెట్టి మల్సూర్, నరసింహులపేట మండల అధ్యక్షులు బత్తుల రమేష్, దంతాలపల్లి మండల అధ్యక్షులు జనార్ధన్, డోర్నకల్ మండల అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ఆడపు వెంకన్న, పులి పాటి నాగన్న, ఆడెపు వీరభద్రం, కుసుమ వెంకటేశ్వర్లు, వెంగలి వెంకన్న, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సోమన్నకు బంగారు కిరీటం బహుకరణ

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలో గల శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామికి రూ.6లక్షల 50 వేల విలువగల పది తులాల బంగారు కిరీటాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కీసర వెంకటేశ్వర్ రెడ్డి విజయశ్రీ దంపతులు శనివారం ఆలయ ఈవో రజనీకుమారి, సూపరిండెండెంట్ కొత్తపెల్లి వెంకటయ్యలకు అందజేశారు.ఆలయ అర్చకులు, సిబ్బంది దాతలకు స్వాగతం పలుకుతూ ఆలయంలో అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు దేవగిరి రామన్న, లక్ష్మన్న, డివిఆర్ శర్మ అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి దయాకర్‌రావును కలిసిన వనపర్తి సర్పంచ్

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని వనపర్తి గ్రామ అభివృద్ధి నిధుల కోసం కొమురవెల్లి దేవస్థాన చైర్మెన్ మాజీసెవెల్లి సంపత్ సహకారంతో 50 లక్షల నిధుల మంజూరు కొరకు రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుని మినిస్టర్ క్వార్టర్స్‌లో శనివారం కలవడం జరిగింది. మండల అధ్యక్షులు బస్వాగని శ్రీనివాస్‌గౌడ్, వనపర్తి గ్రామ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్ ఎంపిటిసి గోలి రాజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కామిడీ రాజశేఖరరెడ్డి, సేవెళ్ళి మధు పాల్గొన్నారు

జనవరి 3న యువజన ఉత్సవ పోటీలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ జనవరి 3న యువజన ఉత్సవ పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గోపాల్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో సాంస్కృతిక క్రీడల అంశాలలో ఏర్పాటు చేసే ఈ పోటీల్లో కళాకారులు యువతీ యువకులు పాల్గొనాలని ఆయన సూచించారు. సూర్యాపేట రోడ్డులోని ఎస్ఎంఆర్ గార్డెన్లో జానపద నత్యం జానపద గీతాలు పోటీలు నిర్వహిస్తామని, ఈ పోటీల్లో పాల్గొనేందుకు 15 సంవత్సరాల పూర్తి చేసుకుని 29 సంవత్సరాలులోపు కలిగి ఉన్నయువతీ, యువకులు అర్హులు అని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే వారు తమ అంశానికి సంబంధించిన సామాగ్రిని వెంట తెచ్చుకోవాలని, ఆసక్తి గల వారు వివరాల కోసం కలెక్టరేట్‌లోని తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

విద్యారంగ సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు

నవతెలంగాణ-జఫర్‌గడ్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగ సమస్యలను గాలికి వదిలేసాయని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు యాకన్న నాయక్, మండల కార్యదర్శి అర్జున్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ స్వతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు యాకన్న నాయక్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యారంగానికి కనీస నిధులు కేటాయించకుండా కార్పొరేట్ శక్తులకు దేశాన్ని ముట్టచెప్తున్నరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సహెర,ఆదర్శ,లావణ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాలయంలో టిఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను మండల నోడల్ అధికారి విష్ణుమూర్తి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థ అభివృద్ధి కొరకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలన్నారు.టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ప్రమోషన్లు, బదిలీ వెంటనే చేపట్టాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోటిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు నర్సింహులు, కార్యదర్శి కృష్ణ, పి.మల్రెడ్డి పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నేతలు

నవతెలంగాణ-మహబూబాబాద్

కొత్త కొత్త ఆశలతో నూతన సంవత్సరంలో అడుగిడుతున్న శుభ సందర్భంలో జిల్లా ప్రజలకు అన్నివేళలా శుభం జరగాలని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు, జిల్లా కలెక్టర్ శశాంక, ఎంపీ మాలోత్ కవిత, ఎంఎల్ఏ బానోత్ శంకర్ నాయక్ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, అర్హులైన లబ్ధిదారులు పథకాలు పొందాలన్నారు. 2023 జనవరి 18 నుండి కంటి వెలుగు కార్యక్రమం వినియోగించుకోవాలని కోరారు. ప్రసవాలలో ఆపరేషన్లు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మనఊరు-మనబడి కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యా, వైద్య రంగాలను పటిష్టంగా అమలు చేస్తూ సంక్షేమ పథకాలలో నిరుపేదలకు వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మాజీ జెడ్పీటీసీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు 47వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా మాజీ జడ్పిటిసి జన్నారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో జన్మదిన వేడుకలు పురస్కరించుకొని శాలువాతో ఘనంగా సత్కరించి కేకును కట్ చేసి మహాన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలందరికీ న్యాయం జరిగిందని అన్నారు. నేడు టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేద ప్రజలను పట్టించుకున్న పాపాన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్, కిసాన్సర్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న కిసాన్ మండల అధ్యక్షుడు సలకు పూర్ణచందర్, ఓబీసీ మండల అధ్యక్షుడు వరిపల్లి పూర్ణచందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మౌనేందర్, ఎస్సీ సెల్ మండల నాయకుడు తుళ్ళ ప్రణయ్, మైనార్టీ మండల అధ్యక్షుడు రేష్మా మౌలానా వార్డు సభ్యులు పులి, తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాదాద్రి శ్రీను నాయకులు కిషన్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ



గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన 3500 ఫీజు, ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ జెండా ఎగరవేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో ఉద్యమ అమరవీరుల త్యాగాలతో ఎస్ఎఫ్ఐ తన ప్రయాణం కొనసాగిస్తున్నదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చాత్య నూతన విద్యా విధానం పేరుతో విద్యాసంస్థల్లో మతోన్మాదాన్ని చూపించే విధంగా కుట్రలు చేస్తుందని విమర్శించారు. వాటికి ఎస్ఎఫ్ఐ దీటుగా సమాధానం చెబుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఉపేందర్, ప్రవీణ్, లక్ష్మణ్, రాజేష్, ముని, తరుణ్, మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలకు కలెక్టరేట్ ముస్తాబు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2023 సంవత్సరానికి స్వాగతం పలికేందుకు కలెక్టరేట్ కాంప్లెక్స్‌ను ముస్తాబు చేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఆవరణ అంతా శుభ్రం చేసి ముగ్గులు పెడుతున్నారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులు రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

క్రీడాతత్వాన్ని పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

క్రీడాతత్వాన్ని పెంపొందించుకోవాలని గర్మిళ్లపల్లి సర్పంచ్ గండి మల్లికాంబ, రఘునాథపల్లి సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి, ఉప్పుగల్లు సర్పంచ్ గాదేపాక సువర్ణ, షాపల్లీ సర్పంచ్ మండల ఆండాలు అన్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామంలో కడియం ఫౌండేషన్ సహకారంతో కడియం యువసేన అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌లో భాగంగా శనివారం జాఫర్ ఘడ్ మండల పరిధి పలు సర్పంచులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత క్రీడలపై మక్కువతో తమ భవిష్యత్తు తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సీనియర్ నాయకులు బూర్ల శంకర్, కోతి రాములు, మాజీ జెడ్పీటీసీ రాజేష్ నాయక్, ఎంపిటిసి గడ్డమీది వెంకటస్వామి, రజాక్ యాదవ్, సుధాకర్ బాబు, భూక్య పార్వతి రవి, దశరథం, కడియం యువసేన నియోజక వర్గ నాయకులు ఎల్మకంటి నాగరాజు, పొన్న రాజేష్, హఫీజ్, అశోక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే డా. రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర తొలిఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. నియోజక పరిధిలోని చెందిన 23 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద రూ. 4లక్షల40వేల ఆర్థిక సాయం మంజూరైంది. కాగా శనివారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో నిరుపేదలు దవాఖానలో చికిత్స చేసుకుంటే ఖర్చులపాలై తీవ్ర ఇబ్బందులు పడ్తున్నారని, సీఎం సహాయనిధిట్ అపర సంజీవని గా ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు.స్వరాష్ట్రంలో ప్రభుత్వం దవాఖానలో చికిత్స పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తూ ఆదుకుంటున్నదని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా వచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గట్టు రమేష్, లింగాల ఘన్ పూర్ ఎంపిపి చిట్ల జయశ్రీ, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మహిళా అధ్యక్షురాలు స్వాతి, నియోజక వర్గ నాయకులు తోట సత్యం, మాజీ ఎంపిటిసి ఫాతి కుమార్, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

భక్త మార్కండేయ కాలమానిని ఆవిష్కరణ



నవతెలంగాణ-బచ్చన్నపేట

భక్త మార్కండేయ కాలమానిని శనివారం మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు గుర్రపు బాలరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూజారి గణపురం ఆనంద్ మచ్చ నరేందర్,గుర్రపు బాలరాజు, బేతి కృష్ణమూర్తి, పెండెం నాగేష్, వేముల మురళి, శ్రీరామ్ శ్రీహరి, గుండా చంద్రయ్య, రాపల్లి శీను, గణపురం నాగేష్, మల్లిపెద్ది సిద్దిలింగం, మంగళపల్లి కృష్ణమూర్తి, పుట్టపర్తిని చంద్రయ్య కుడికాడ లక్ష్మణ్, మండల్ నవీన్, గుండా కేశవులు, గడ్డంసుధాకర్, అర్చన పెళ్లి చక్రపాణి, మచ్చ నగేష్, జంజిరాల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దవంగర



మండల ప్రజలకు ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలుగాలని వారు ఆకాంక్షించారు. మంత్రి ఎర్రబెల్లి సహకారంతో సంవత్సరకాలంలో మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, నూతన సంవత్సరంలో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు.

సెమినిస్ వారి ఎస్విహెచ్ఎం 1377

మిరప విత్తనాలతో అధిక దిగుబడి



నవతెలంగాణ-దోర్నకల్

సేమినిస్ మిరప విత్తనాలతో తక్కువ పెట్టుబడితో రైతులు అధిక దిగుబడి పొందవచ్చని టి ఎమ్ బాలకృష్ణ రెడ్డి అన్నారు.శనివారం గొల్లచర్ల శివారు లింబ్య తండా పరిధిలోని గుగులోత్ బగ్గ తన ఏకరం మిర్చి తోటలో బాయర్ కంపెనీ వారి ఎస్విహెచ్ఎం-1377 ఆధ్వర్యంలో ఫీల్డ్ పెట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని రైతులతో మాట్లాడుతూ బేయర్ వారి సెమినస్ 1377 విత్తనాల వల్ల రైతులు అనేక లాభాలు పొందవచ్చని రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చని వాతావరణాన్ని అనుగుణంగా చీడపీడలను తట్టుకునే శక్తి ఈ విత్తనానికి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎం బాలకృష్ణ రెడ్డి, డిస్ట్రిబ్యూటర్ పురుషోత్తం, సూపర్ వైజర్ బనోత్ వెంకన్న, దయాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,రవి, భావుసింగ్, రైతు సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

ప్రజల పక్షపాతి నవతెలంగాణ

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ-ములుగు

నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షపాతిగా నిలుస్తూ అనేక సమస్యలను వెలుగులోకి తీసుకు వచ్చి ప్రజల పక్షాననిస్తుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నవ తెలంగాణ 2023 నూతన క్యాలెండర్ ను నవ తెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పిట్టల మధుసూదన్, జిల్లా ఎడివిటీ ఇంచార్జ్ మహ్మద్ గౌస్ పాషాలతో కలసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నవ తెలంగాణ పత్రిక ప్రతిపక్షం పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. నవ తెలంగాణ పత్రిక వొరువడి విభిన్నంగా ఉంటుందని ఎవ్వరు తియ్యనటువంటి మూలాలను, సమస్యలను వెలికితీస్తూ ప్రతిపక్ష పాత్ర పోస్తుందని అన్నారు. జ్ఞానవంతమైన అంశాలను వెలుగుదీసి సమాజానికి అందిస్తుందని అన్నారు. నవ తెలంగాణ గొప్పగా ముందుకు సాగుతున్నందుకు నవతెలంగాణ యజమానికి రిపోర్టర్లకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటికే ప్రజల ఆధారాభిమానాలు పొందుతున్న ఈ పత్రిక మరిన్ని కాలాలపాటు ఇదే ఓ ఒరువడినీ కొనసాగించి ప్రతిపక్షం పాత్ర పోషిస్తూ ప్రజల పక్షాన నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్, ఎటునాగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇరుసడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, గొందురావు పేట మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె జయపాల్ రెడ్డి, కాసిందేవి పెట్ సర్పంచ్ మహమ్మద్ అహ్మద్ పా, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణది 'జనస్వరం'

మంగపేట : నవతెలంగాణ దిన పత్రికది జనస్వరమని సొసైటీ చైర్మన్ తోట రమేష్, మాజీ ఎంపీపీ నాగదేవత ఆలయ ట్రస్టీ బాడిశ రామకృష్ణ స్వామిజీ, మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ లు అన్నారు. శనివారం నవతెలంగాణ 2023 సంవత్సరం నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తున్న నవతెలంగాణ పత్రిక రాష్ట్రంలో నలుదిశలా ప్రజావ్యతిరేక సమస్యలపై పోరాడుతుతందన్నారు. ఇప్పటికే ప్రజల తలలో నాలుకలా ఉన్న పత్రిక పలు సమస్యలు పరిష్కారానికి ముందున్నదని కొనియాడారు. పార్టీల పరంగా వార్తలు ఇస్తున్న పత్రికలకు బిన్నంగా నవతెలంగాణ రాష్ట్రంలోని సమస్యలను ముందుండి ప్రచురిస్తున్నదని ఫలితంగా ఎన్నో పరిష్కారం కాని సమస్యలు నవతెలంగాణ ద్వార పరిష్కారమయ్యాయని అన్నారు. ప్రజా సమస్యలే ఎజెండాగా యాజమాన్యంలేని పత్రికగా పాత్రి కేయులే వెన్నుముఖగా నిలిచిరాష్ట్రాభివృద్ధిలో రెండు కోణాలలో వార్తలు రాస్తూ అధికార ప్రతిపక్షాలకు దిక్సూచిగా నిలిచిందన్నారు. ముందు ముందు ప్రజలే వారదులుగా వారి అభ్యున్నతే ధ్యేయగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు రాజకీయ రాజకీయేతర నాయకులు పాఠకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ పత్రికకు ప్రత్యేక ఉంది

వెంకటాపూర్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడి సమాజంలో జరుగుతున్న నిజనిరూపాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి తెలియపరుస్తున్న నవతెలంగాణ పత్రిక ఎంతో గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా వేద వ్యాస ఉన్నత పాఠశాలలో శనివారం నవతెలంగాణ దిన పత్రికను స్థానిక ఎస్సై తాజుద్దీన్ గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్ వేదవ్యాస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోశాల వీరమల్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ



నవతెలంగాణ పత్రిక ప్రతి సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించడంలో ప్రాధాన్యత ఇస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాశ్ రెడ్డి ఫెరోజ్ దగ్గు ప్రభాకర్ రావు రమేష్ రాజయ్య శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు

కార్పొరేట్ స్థాయిలో గిరిజన విద్య, వైద్యం

ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటీడీఏ

గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యంను ఇక నుండి కార్పొరేట్ స్థాయిలో అందించడానికి 2023 సంవత్సరం నుంచి ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి పనులకు ప్రణాళిక చేపట్టినట్లు ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో 2022 ముగింపు రోజు సందర్భంగా ఐటీడీఏ ద్వారా చేపట్టిన పనులపై పీఓ విలేకరులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల సమయంలో ఐదు మండలాల్లో ఐదు వేల మందికి పునరావాసం కల్పించి 32 కుటుంబాలకు రూ.25వేల చొప్పున ఐటీడీఏ రూ.8 లక్షల రూపాయలను గిరిజన కుటుంబాలకు అందించడం జరిగింది. 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులకు ఉచితంగా చేతి గడియారాలు, క్యాలికిలేటర్స్, స్వెటర్లు, దుప్పట్లు, ఇతర వస్తువులు అందజేశామన్నారు. గిరిజన గ్రామాల్లో 755 వైద్య శిబిరాలు నిర్వహించి 32999 మందికి పరీక్షలు చేసి మెరుగైన వైద్య సేవలు అందజేశామన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రాల్లో గిరిజనులకు అందుబాటులో మందులు నిల్వ చేయడం జరిగిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందజేయడానికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ ద్వారా నేషనల్ హెల్త్ మిషన్ పథకం కింద 48 సబ్ సెంటర్లకు పక్కా భవనాలు నిర్మించడానికి రూ. 7.68 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. ములుగు, భూపాలపల్లి జిల్లాలోని 117 అంగన్‌వాడీ కేంద్రాలను మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దడానికి రూ.3 నుంచి 4లక్షల వరకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఏటూరునాగారం లోని గ్రంథాలయాన్ని ఆధునీకర చేయడానికి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ట్రైకార్, ప్రత్యేక శిక్షణ, గిరిజన మత్స్యపారిశ్రామిక సొసైటీల ఏర్పాటు, ప్రకతి వ్యవసాయం, అటవీహక్కుల చట్టం, గిరివికాసం,పెట్రోల్‌బంక్‌ల ఏర్పాటు చేయించా



మన్నారు. అలాగే శనిగకుంటలోని అగ్నిబాదితులకు, ఇతర పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు, ప్రకతి వల్ల ఇళ్లను కోల్పోయిన కుటుంబాలకు గిరిజన సహాయ నిధి ద్వారా రూ. 35లక్షలు ఖర్చు చేసి వారిని ఆదుకున్నామన్నారు. నేటి నుంచి మొదలయ్యే 2023 లో గిరిజను అభ్యున్నతి కోసం ఐటీడీఏ ద్వారా మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి అభివద్ధి కోసం నా వంతుగా కషి చేస్తానని పీఓ అంకిత్ అన్నారు.నూతనంగా గర్భిణులు, బాలింతలకు ఐటీడీఏ ద్వారా నెలకొల్పబడిన న్యూట్రిబాస్కెట్ మిల్ యూనిట్ ద్వారా జోహర్, స్వీట్‌మిల్, పల్లిపట్టి ప్యాక్‌ను అందజేయనున్నట్లు పీఓ తెలిపారు. అలాగే దివ్యాంగుల కోసం నూతనంగా ములుగులో ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఎస్ఓ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నాణ్యత గల విద్యా ఆహారం అందించాలి

కన్నాయిగూడెం : శనివారం ఏటూరు నాగారం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత పాఠశాల, తుపాకులగూడెం, ఆశ్రమ హైస్కూల్ ఫర్ బాలుర కన్నాయిగూడెం సందర్శించారు. విద్యార్థుల హాజరు వివరాలు, ఉపాధ్యాయుల స్థానాలు, పని వివరాలపై ఆరా తీశారు. విద్యార్థులకు స్వెటర్లు, మంకీ క్యాప్స్, స్కూల్ బ్యాగులు, టీ-షర్టులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల్లోని విద్యార్థులకుమెనూ ప్రకారం ఆహారాన్ని అందించడం ఆహారం అందించే పరిమాణం మొదలైన వాటిపై విచారించారు, అలాగే ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ల పని తీరు, పాఠశాలకు మిషన్ భగీరథ నీటి కనె





క్షన్, మరుగుదొడ్ల స్థితిగతులు, మరుగుదొడ్లకు నీరు వెళ్లే బాత్‌రూమ్‌లు, సోలార్ వాటర్ హీటర్ స్థితి మొదలైన వాటిపై ఆరాతీశారు.డార్మిటరీలు, స్టోర్ రూమ్‌లు, వంటశాలలో ఆహారాన్ని వండడం, వడ్డించడం తనిఖీ చేశారు. సిలబస్ పూర్తి చేయడం మరియు ప్రత్యేక తరగతులు నిర్వహించడం మొదలైన వాటిపై హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులకు విచారించారు. విద్యార్థులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేక తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రతిసారీ విద్యార్థులకు వేడివేడిగా వండిన ఆహారాన్ని అందించాలని, మిగిలిపోయిన వాటిని విద్యార్థులకు అందించరాదని హెడ్‌మాస్టర్, వార్డెన్‌లను ఆదేశించారు.

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

జిల్లాలో ఏ రకమైన, నాణ్యమైన వరి ధాన్యన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ-ములుగు

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ తన చాంబర్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి.గణేష్ తో కలిసి సంబంధిత శాఖ అధికారులతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు జనవరి 20 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు 60 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా రావలసిన వరి ధాన్యం సుమారుగా జిల్లాలో 30వేల నుండి 40 వేల మెట్రిక్ టన్నులు రావచ్చని అన్నారు. పిపిసి సెంటర్లలో ఆన్లైన్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.మిల్లర్లు ఓపిఎంఎస్ చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. రైతుల వివరాలు వెంటనే ఆన్లైన్లో నమోదు చేసినట్లయితే త్వరగా వారికి డబ్బులు వారి ఖాతాలో జమయితాయని కలెక్టర్ తెలిపారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని, చెత్త తాలులేకుండా శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంఛార్జ్‌లు నిర్లక్ష్యం వహించిన, రైతులకు ఇబ్బందులు కలిగించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల భవిష్యత్లో సెంటర్ రద్దు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పై అపోహలు కలుగకుండా రైతులకు భరోసా కల్పించాలన్నారు.



ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా నాణ్యత ప్రమాణాలను ధృవీకరించిన తరువాతే దాన్యాన్ని కోనుగోలు చేయడం జరుగుతుందని, రైస్ మిల్లులో ఎలాంటి అవకతవకలు జరగకుండా సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సెల్ఫ్ కాన్ఫరెన్స్ డిఆర్డిఓ నాగ పద్మజ, డిసిఎస్ఓ అరవింద్ రెడ్డి, డిఎం రాములు, డిసిఓ సర్దార్ సింగ్, జిసిసి మేనేజర్ ప్రతాపరెడ్డి, పిఎసిఎస్ సీఈవోలు, ఐకెపి, ఎపిఎంలు, జిసిసి ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన సూపర్వైజర్ సిబ్బందికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య శనివారం నిర్వహించారు. మాత శిశు సంరక్షణ సేవలపై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు రిజిస్ట్రేషన్ సాధ్యమైనంత తొందరగా చేయాలని,వారందరికీ రక్తహీనత రాకుండా నివారణకై ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు ఇప్పించాలని, ప్రభుత్వ ప్రసవాలను ప్రోత్సహించాలని, గర్భిణీ స్త్రీలు అందరికీ బ్లడ్ గ్రూపింగ్ టెస్టు నిర్వహించాలని, ఎప్పటికప్పుడు కాన్పులపై ఈడిడి ఎక్స్పెక్టెడ్ డేట్ ఆఫ్ డెలివరీ వారిని గమనిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం నిర్వహించేలా ప్రోత్సహించాలని,నార్మల్ డెలివరీసును సాధారణ కాన్పులనే ప్రోత్సహించాలని,సి సెక్షన్ ఆపరేషన్ కాన్పులను తగ్గించాలని, ఆదేశించారు. కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అర్హత గల గర్భిణీ స్త్రీలు అందరికీ పంపిణీ చేయాలని వారందరికీ అందజేయాలని తెలిపారు.వ్యాధి నిరోధక టీకాలపై సమీక్షిస్తూ చిన్నారులందరికి టీకాలు అందజేయాలని, దీనిలో బర్త్ దోసస్ తప్పకుండా అందజేయాలని,దానికై ఆశ సేవలను వినియోగించుకోవాలని కోరారు. వ్యాధి నిరోధక టీకాలపై సూపర్వైజర్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చిన్నారులకు 100 శాతం టీకాలు అందజేయాలని ఆదేశించారు.జాతీయ క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ గ్రామాల వారీగా క్షయ వ్యాధి అనుమానితుల నుండి కల్లె శాంపిల్స్ కలెక్షన్ నిర్వహించాలని వాటిని దగ్గరలోని ల్యాబ్ కు చేరవేయాలని వ్యాధిగ్రస్తులకు సత్వర చికిత్స అందించాలని పేర్కొన్నారు. అసంక్రమిత వ్యాధులను ఉద్దేశించి చికిత్స తీసుకుంటున్న వారందరికీ కిట్స్ అందజేయాలని కోరారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని వారికి హెల్త్ కార్డ్స్ ఇప్పించాలని కోరారు. జిల్లాలోని పర్యవేక్షణ సిబ్బంది అందరూ వారికి కేటాయించిన ఏరియాలోని ఉపకేంద్రాలను సందర్శించాలని అందులో నిర్వహించే కార్యక్రమాలపై సమీక్షించాలని, సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే నివృత్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య ,సిహెచ్ఓ దుర్గారావు, హెచ్ఇ సంపత్, భాస్కర్, జిల్లాకు సంబంధించిన ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

చైర్మన్ రామచంద్రయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య అన్నారు. శనివారం స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంపు కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్ తో కలిసి లబ్దిదారులకు లక్ష 15 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. దీనివలన అనేక మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో బాసటగా నిలిచాయి అన్నారు.

వీర్లగడ్డ మీద చంపుడు గుళ్లు



నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్ల, లింగాల ఘనపురం మండలం, నెల్లుట్ల గ్రామ శివారులో వీర్ల గడ్డ మీద చంపుడు గుడి ఉందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి శనివారం తెలిపారు. వివిధ వీర్ల గడ్డ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర భక్తి రాష్ట్రకూటుల కాలం నుండే ఉన్నట్లు తెలుస్తున్నది. అప్పటి నుండే చంపుడు గుళ్ల నిర్మాణం జరిగి ఉంటుంది. కాకతీయుల కాలంలో ఉచ్ఛ స్థితిలోకి చేరిందనడానికి కాకతీయుల నాటి శివాలయం ఉంది. స్వచ్ఛందంగా శివ సాయుజ్యం పొందాలని నిశ్చయించుకున్నప్పుడు ఈ చంపుడు గుళ్ళలో ఏర్పాట్లు వుండేవి. చంపడానికి ప్రత్యేకంగా మనుషులు కూడా ఉండేవారు.నెల్లుట్ల వీర్లగడ్డపై, మరణించిన వీరుల స్మారకంగా ప్రతిష్ఠించిన ఎనమిది వీరుల శిల్పాలు ఉన్నాయి. అందులో ఆరు శిల్పాలు వరుసగా నిలబెట్టి ఉన్నాయి. కింద పడిపోయిన ఒక శిల్పం వీటిలో ప్రత్యేకంగా ఉంది."ఒక బలిష్టుడైన యువకుడు స్త్రీకి శూలం సహాయంతో వీర మరణం ప్రసాదించడం ఉంది."చరిత్ర పొడవున, మరణించిన యుద్ధ వీరులు, గ్రామ రక్షకులు, వీరభక్తి, రాజ్యభక్తి కారణంగా జరిగిన బలి దానాలు, త్యాగాలకు గుర్తుగా వీరగల్లులు ప్రతిష్ఠించారు. వారికి గుడి కట్టి పూజించారు. చరిత్ర పట్ల అవగాహన లేక వాటిని కూల్చి వేస్తున్నారు. గ్రామ అధికారులు, గ్రామస్తులు కలిసి, గ్రామంలోని చారిత్రక ఆధారాలను నిలబెట్టుకోవాలి.

బంజారా కుంభమేళాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడ



జనవరి 25వ తేదీ నుండి 30 వరకు మహారాష్ట్రలోని గోద్రెరి అనే తండాలో జరిగే అఖిల భారతీయ బంజారా కుంభమేళను విజయవంతం చేయాలని డాక్టర్ మాలోత్ రవీందర్ పిలుపునిచ్చారు. బంజారా గోర్ ధరమ్ రక్షణ అఖిల భారతీయ బంజారా కుంభమేళా ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పర్యటించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరంఉపాధ్యాయులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా జాతి యొక్క సంస్కృతి సంప్రదాయాలు, వాటి అస్తిత్వం వాటిపై జరుగుతున్న దాస్టికాలు, బంజారా జాతి మేలుకొలుపుకై కనీవిని ఎరుగని రీతిలో కుంభమేళాను నిర్వహిస్తున్నారన్నారు. భారతదేశంలో ఉన్నటువంటి బంజారాలందరూ లంబాడ జాతి సాదు సంతుల పిలుపుమేరకు హాజరవుతున్నారన్నారు. గోవును పూజించే వారు సకల దేవతలను పూజించినట్లేనని, అలాంటి బంజారా పౌరులు బంజారా జాతి అస్తిత్వపు వారసులన్నారు. ఆయన వెంట కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న, బానోత్ అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలి

నవతెలంగాణ-వెంకటాపూర్



చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదిగి విద్యావంతులు కావాలనిస్థానిక ఎస్సై ఎస్.కె తాజుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వేద వ్యాస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోశాల వీరమల్లు ఆధ్వర్యంలో శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారు చేసుకుని వచ్చిన ఆహార పదార్థాల షాపింగ్ మాల్ ఏర్పాటు చేయగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు పట్టుకు వచ్చిన ఆహార పదార్థాలను పరిశీలించి వారిని ఉద్దేశించి మాట్లాడారు. చదువుకుంటేనే భవిష్యత్తు కాదు నిరుద్యోగులు కూడా చిరు వ్యాపారాలు చేసుకొని బతుకు బండిని కొనసాగించుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు ఇంటి వద్ద తల్లిదండ్రులు చేసిన ఆహార పదార్థాలను చూసినట్లయితే భవిష్యత్తులో వారు కూడా వ్యాపారాలు పెట్టుకోవచ్చునని కొనియాడారు. విద్యార్థులు అవగాహన సదస్సులు తయారు చేసిన ఆహార పదార్థాలను ఎలా తినాలో ఎలా అమ్మాలో అనేది అడగగా వాటిపై విద్యార్థులు పూర్తి వివరాలను ఆయనకు వివరించారు. విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాన్ని చూసి ఆయన విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా విద్యార్థులు జీవితంలో ఎన్నో ఉన్నత స్థాయి చదువులు చదివిన అందరికీ ఉద్యోగాలు రావడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఉద్యోగాలు రానివారు అసంతృప్తి పడకుండా జీవితంలో ముందుకు వెళ్లి విజయాలు సాధించే విధంగా పట్టుదలగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేడబోయిన అశోక్ ఉపాధ్యాయులు సూర్య ప్రకాశ్ రెడ్డి రాజయ్య వేదవ్యాస ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

సమాజహితం కోసం అందరూ పాటుపడాలి

ఎస్సై కర్ణాకర్ రావు

నవతెలంగాణ-గోవిందరావుపేట

సమాజహితం కోసం ప్రతీఒక్కరూ పాటుపడాలని పసరా ఎస్సై సిహెచ్ కర్ణాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని చల్వాయిబుగ్రామంలో గోసంగి సంగం జిల్లా అధ్యక్షులు మొండెద్దుల రమేష్ కార్యదర్శి జన్నారపు రమేష్ ఆధ్వర్యంలో గోసంగి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పసర ఎస్సై సిహెచ్ కరుణాకర్ రావు హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై కరుణాకర్ రావు మాట్లాడు తూ 2023 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ విద్వేషాలను పగ ప్రతీకారాలను వదిలి ప్రజలందరూ కలిసి మెలిసి సుఖసంతోషాలతో జీవించాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మంచిని ప్రోత్సహిస్తూ చెడుకు దూరంగా ఉండాలన్నారు. కొత్త ఏడాదిలో ప్రజలు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరారు. ప్రజలకు ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం సమ్మయ్య, ఉప సర్పంచ్ తేళ్ల హరిప్రసాద్, గోద కనకయ్య, దాసరి పుష్పలీల, కోయ్యాడ రాజకొమురయ్య మొండెద్దుల లక్ష్మయ్య మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కార్యాలయాల్లో వ్యక్తిగత కార్యక్రమాలా?

నవతెలంగాణ-పర్వతగిరి

రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తన వ్యక్తిగత కార్యక్రమాలను ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించడం ఆ కార్యక్రమానికి మండల అధికారులు హాజరై వంతపాడడం రాజ్యాంగ విలువలకు, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకమని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ కి చెందిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించారని, దానికి మండల తహసిల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపిఎం, తదితర అధికారులు హాజరవడం నిభందనలను వ్యతిరేకించడమే అన్నారు. సంబధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవల్సిందిగా కోరారు.ఇట్టి విషయం పై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని అన్నారు. మండల కేంద్రంలోని రిజర్వాయర్ లో మట్టి దందాను అభివద్ధి ముసుగులో అధికార పార్టీ ఎమ్మెల్యే, వారి అనుచరులే నిర్వహిస్తున్నారని గతంలో ఈ మట్టి దందా విషయం మండల, జిల్లా స్థాయి అధికారులకు పిర్యాదు చేసినా కూడా పట్టించుకోకుండా అధికార పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. పలు విషయాలను సమీకరించిన తర్వాత కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసి బోట్ల మహేంద్ర, సీనియర్ నాయకులు జూలపెల్లి గంగాధర్ రావు, కంటెం సుధాకర్, పిన్నింటి సునీల్ రావు, సురేందర్ రావు, అనిల్ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నరుకుడు రవి, బోట్ల వీరస్వామి, బోట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నరేష్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

అయ్యప్పస్వామి (ల) పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండలం లోని చింత నెక్కొండ లో ప్రధాన రహదారి పై అయ్యప్ప స్వాములు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల మనో భావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడం సరికాదని వెంటనే నరేష్ ను అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గటిక సుష్మా మహేష్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్ అయప్ప స్వాములు,స్థానికులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల రాస్తారోకో

నవతెలంగాణ-కాటారం

హిందువుల మనోభావాలను కించపరిచేలా మాట్లాడిన బైరీ నరేష్ ను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని, పిడి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అయ్యప్ప మాలధారులు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద జాతీయ రహదారి పై శనివారం రాస్తారోకో నిర్వహించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఎవరు ఏలాంటి ప్రయత్నాలు చేసినా వారికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. పార్టీలకతీతంగా హిందూ వ్యతిరేక శక్తుల విధానాలను ఖండించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆనంద ధర్మ శాస్త్ర ఆయ్యప్పస్వామి ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్‌గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షులు బచ్చు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి పిచార రామకష్ణ రావు, కమిటీ ప్రతినిధులు పెండ్యాల రంజిత్‌కుమార్, గురుస్వాములు మద్ది నవీన్, బొమ్మ ప్రభాకర్ రెడ్డి, పసుల రాంచంద్రం, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, ముష్కమల్ల సత్యం, మేకల అశోక్ తదితరులు అయ్యప్ప దీక్షపరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం మండలంలోని ప్రతాపగిరి జీపీ పరిధిలోని మ్రరిపల్లిలో ఆనవాయితీగా 200 ఏళ్ల క్రితం వెలసిన శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయ అభివద్ధికి ప్రభుత్వం దేవాదాయ శాఖ నుంచి నిధులు కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు గడ్డం చెంద్రయ్య, గడవేన దేవేందర్ యాదవ్ కోరారు. మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే జనవరి 1న ఆదివారం రోజున శ్రీమల్లిఖార్జున కల్యాణ మహెూత్సవాన్ని,పెద్ద పట్నాలు,బోనాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ మహెూత్సవానికి చుట్టూ ప్రక్క గ్రామాల సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని,ఆలయ అభివద్ధికి కషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగనవేని బాపు, జక్కుల రాజయ్య, ఐలయ్య, అబ్బనవేణి ఐలయ్య, బాపు, సమ్మయ్య, అంకయ్య, కొమురయ్య, సత్యం, పెద్ద కొమురయ్య, చిన కొమురయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా కషి చేయాలి అని సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి-నరసింగం అన్నారు. మండలంలోని ఏనుగల్‌లో శనివారం 100 ఓట్లకు సర్వే కార్యక్రమం లో బాగంగా బూత్ ఇన్చార్జులు ప్రతి ఇంటి గడప గడపకు సర్వే చేసి చేరే విధంగా కషి చేయాలి అని తెలిపారు.అనంతరం సర్వే కాపీలను సంబంధిత బూత్ కమిటీల ఇంచార్జులు సర్పంచ్ కు అందజేశారు ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు మాసాని వెంకట్, బూత్ ఇన్చార్జులు గుండారపు సతీష్ రావు, తమ్మిశెట్టి శ్రీనివాస్, దుడ్డు మహేందర్, తొర్రి లక్ష్మణ్, మొద్దు సుధాకర్, దాసరి యాదగిరి సీనియర్ నాయకులు నల్లపు దేవేందర్, పొడిశెట్టి దేవేందర్, మాదినేని కుమారస్వామి, నర్ర నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం లోని అన్నారం షరీఫ్ లో బూత్ ఇంచార్జ్ లు రంగు కుమార్, బూర శ్యామ్ లకు వంద ఓటర్ల సర్వే కార్యక్రమం లో బాగంగా సర్వే పత్రాలను ముఖ్య నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ యశోద,ఉపసర్పంచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విష్ణువర్ధన్‌కు సన్మానం

నవతెలంగాణ-హన్మకొండ

ఇటీవల జరిగిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికలలో జాయింట్ సెక్రటరీగా గెలిచిన డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ ను విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం హనుమకొండ అలంకార్ సెంటర్ ప్రాంతంలోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం,హనుమకొండ జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం,గ్రేటర్ వరంగల్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విష్ణువర్ధన్ ను పూలమాలలు, శాలు వాలు, పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీణవంక సదానందం, మండలోజు జగన్, పబ్బోజు సత్యనారాయణ, అలుగోజు కష్ణమూర్తి, రామోజు నాగ సోమేశ్వరా చారి,భరత్, వంగల శ్రీనివాస్, సుతారి గోపి, వీణవంక రాజేశ్వర్,బొల్లోజు బ్రహ్మచారి, కొక్కొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గుడ్ మార్నింగ్ విద్య సంస్థ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ

మహాదేవపూర్ : మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలోశనివారం అధ్యక్షుడు కాట్రేవుల లచ్చయ్య యాదవ్ అధ్యక్షతన గుడ్ మార్నింగ్ విద్యాసంస్థ కరస్పాండెంట్ ఎం ఎం శశి గుడ్ మార్కింగ్ విద్యా సంస్థ 2023 నూతన డైరీ ని ఆవిష్కరించి పాత్రికేయులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి లీడ్ సంస్థ సహకారంతో గుడ్ మార్నింగ్ విద్యా సంస్థలో అన్ని తరగతులలో డిజిటల్ విద్యానందించే విధంగా ముందుకెళు న్నామని అన్నారు. విద్యార్థుల ముందు భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు ఆర్థిక భారాన్ని దష్టిలో ఉంచుకొని పాత్రికేయుల పిల్లలకు సంబంధించి ఫీజు రాయితీ విషయాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు పాత్రికేయులు వార్తలు ఏకపక్షంగా రాయకుండా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు కేదారి ప్రవీణ్ కుమార్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మిన్ను భాయ్, పి. శ్రీనివాస్, బెల్లంపల్లి సురేష్, జమీల్,మాజిద్,ముబీన్,రాజు,శ్రీనివాస్,రాజు, తూటిచర్ల దుర్గయ్య, మోతే సాంబయ్య పాల్గొన్నారు.

కొండంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని కొండంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య తెలిపారు. అధ్యక్షుడుగా శనిగరం శ్రీకాంత్, ఉపాధ్యక్షుడుగా వేమునూరి సతీష్, ప్రధాన కార్యదర్శిగా రొడ్డ శ్రీనివాస్, కార్యదర్శిగా శనిగరం చినరాజయ్య, కోశాధికారిగా విరనేని సోమేశ్వర్‌రావు, సలహా దారునిగా పోటు ప్రభాకర్‌రెడ్డి, అధికార ప్రతినిధిగా అడ్డూరి మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా శనిగరం బాపు, కొలకని సారయ్య, శనిగరం సంతోష్, బద్దీ మల్లయ్య, సమ్మయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వల్లేంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాణి, లక్ష్మీనారాయణ, ఇప్పలపల్లి ఉపసర్పంచ్ శనిగల శ్రావణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు రాజయ్య, రాజేశ్వర్‌రావు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి : ఎమ్మెల్యే ధర్మారెడ్డి



నవతెలంగాణ-నడికూడ

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని,అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగుతుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. నడికూడ మండలంలో శనివారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా రూ.1 కోటితో పులిగిల్ల, నార్లాపూర్, చర్లపల్లి, ముస్త్యాలపల్లి, చౌటుపర్తిలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చౌటుపర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 49 కొత్త గ్రామపంచాయతీ భవనాలు మంజూరు అయినట్లు తెలిపారు. ఒక్కోభవనానికి రూ.20 లక్షలు మంజూరుచేశారు. మహిళ కమ్యూనిటీ భవనాలు 35 మంజూరు చేసుకోవడం జరిగింది. ఒక్కో భవనానికి రూ.20 లక్షల నిధులు కేటాయించచడం జరిగిందన్నారు. చౌటుపర్తి గ్రామ మహిళల కోరిక మేరకు గ్రామానికి మహిళ కమ్యూనిటీ భవనం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో రూ.30 లక్షలతో అంతర్గత సిసి రోడ్లకు నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మహిళ కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి కృ షిచేస్తామన్నారు. అర్హులందరికి డబుల్ బెడ్రూమ్ అందిస్తా మన్నారు. కరోనావల్ల రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడం జరిగింది. అంతటి కష్ట కాలంలో సమర్థవంతంగా పరిపాలనకొనసాగించి ప్రజల పక్షాన నిలిచిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు.

గత ఏడేళ్ల క్రితం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలి. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో మరింత అభివద్ధి చేస్తానన్నారు.ఈ రోజు 24గంటల కరెంటు సరఫరా దేశంలో ఏ రాష్ట్రంలో లేదు. ఒక్క మన తెలంగాణలో తప్ప దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి పారదర్శకంగా అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. గడ్డుకాలంలో ఉన్న రైతాంగానికి అండగా నిలిచి రైతులను అక్కున చేర్చుకొని వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత కేసీఆర్ దే అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత కరెంటు, రైతుభీమా, రైతుబంధు, పంటపెట్టుబడి అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో త్వరలో ప్రారంభం చేసుకోబోయే కిటెక్స్ కంపెనీలో ఉద్యోగ నియామకాల్లో మహిళలకు మొదటి ప్రాధాన్యతఉంటుందని ప్రజల ఆశీస్సులతో నియోజ కవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జెడ్పీటీసీ కోడిపాక సుమలత కరుణాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సాంబశివరెడ్డి, సర్పంచులు సదానందం, చాడ తిరుపతి రెడ్డి, కష్ణమూర్తి, బోట్ల సంధ్య రవి, నీల సమ్మయ్యపలు గ్రామాల సర్పంచులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సొసైటీ, మార్కెట్, రైతుబంధు, దళితబంధు చైర్మన్లు, కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నేటి సమాజంలో పత్రికలది కీలక పాత్ర



నవతెలంగాణ-చిట్యాల

ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలలు కీలక పాత్ర అని జెడ్పిటిసి గొర్రె సాగర్, ఎస్సై కష్ణ ప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 'నవ తెలంగాణ' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పత్రికలు పని చేస్తాయన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ వారి సమస్యలు పరిష్కారం కొరకు భిన్నమైన కథనాలను రాసి సమస్యలపై పరి ష్కారం కొరకు అనునిత్యం పాటుపడుతున్న పత్రికలది సమాజంలో కీలకమైన పాత్ర అని అన్నారు. నవ తెలంగాణ పత్రిక ప్రజల గొంతుక అని ఇలాంటి పత్రికలను ప్రజలు ఆదరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్ మాజీసర్పంచ్ మన్నెం శ్రీనివాసరావు, గుమ్మడి సత్యనారాయణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కటుకూరి మొగిలి, బుర్ర చక్రపాణి, నవతెలంగాణ రిపోర్టర్ వి.సత్యనారాయణ, రిపోర్టర్ శంకర్, దొడ్డ శంకర్ ఏలేటి రాజు నరేష్ చిలుముల రమణాచారి బుర్ర రాకేష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

అనాథలకు ఆపన్నహస్తం అందజేస్తున్న ఏకశిల విద్యార్థులు



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

సామాజిక సేవలో తమవంతు పాత్రను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, గత కొన్ని సంవత్సరాల నుండి సమాజంలోని కొంతమందైన అనాథలకు, వికలాంగులకు,వృద్ధులకు అండగా ఉండాలనే చక్కటి ఆలోచనతో కెయుసి రోడ్, హన్మకొండ నందు గల ఏకశిల హై స్కూల్ విద్యార్థులు రెడ్డి కాలనీలోని అతిథి మానసిక వికలాంగుల శరణాలయం ను సందర్శించి, తమ తల్లిదండ్రుల ద్వారా స్వయంగా పండించిన ఆహారపదార్థాలైన పులిహెూర, వడలు, చపాతీలు, పెరుగన్నం, పిండి వంటలు అందజేసి మరొక సారి తమ మానవత్వాన్ని చాటారు. అనాథ శరణాలయం నిర్వహకురాలు సుజాత గారు మాట్లాడుతూ ఈ విధంగా సహాయ సహకారాలు అందించినందుకు విద్యార్థులు, యాజమాన్యంకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, పిల్లలు చేపట్టిన ఈ కార్యాన్ని అభినందిస్తూ, ఇటువంటి కార్యక్ మాల ద్వారా విద్యార్థులలో మానవతా విలువలు అభివద్ధి చెందుతాయని, భవిష్య త్తులో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయడానికి తాము ముందుంటామని అన్నారు. అంతేగాక సమాజంలో ప్రతి ఒక్కరు, తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన చిన్నారులకు, వద్ధులకు తమకు తోచినంత సహాయం చేస్తూ వారికి చేయూత నివ్వాలని కోరుతూ, విద్యార్థులను ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనేలా చేసిన తల్లిదండ్రులకు కతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డెరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీమతి బేతి శైలజా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నీల సుష్మారెడ్డి, ఉపాధ్యాయినీలు గుర్మిత్ కౌర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదవారికి దానం చేయడమే దాతృత్వం

నవతెలంగాణ-వరంగల్

పేదవారికి దానం చేయడమే దాతత్వం అని స్థానిక కార్పొరేటర్ సురేష్ అన్నారు. మహానగర మహ నగరపాలక సంస్థ పరిధి దేశాయిపేట్ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు, మరికొంతమంది కాలనీ వాసులు పేదవారికి పంపిణీ చేయడం కోసం తోచిన మేరకు కొత్త బట్టలు తెచ్చి పేదవారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ సురేష్ జోషి హాజరై బట్టల పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని మదర్ తెరిసా చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఈ కాలనీలోని ఉద్యోగులు మరికొంతమంది కాలనీ వాసులు ఐక్యమత్యంతో పేదవారికి బట్టలు పంపిణీ చేయడం గర్వకారణమని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈరోజు ఆ సంక్షేమ పథకాలే తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికి చేరాయని అన్నారు అందువల్లనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ చర్చ్ పాస్టర్ పాల్, ఎంకే బాబు, జన్ను దయాకర్, భాస్కర్, క్రాంతి, స్వర్ణలత, బండారి కవిత, జన్ను చిన్ని, మంద సుజాత తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం : గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్రజ్యోతి అన్నారు. మండలంలోని హుస్సేన్‌పల్లి, గోవిందాపూర్, జోగంపల్లి, ప్రగతి సింగారం, శాయంపేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.2 లక్షల 86 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి నేరుగా గ్రామాలలోని లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నప్పటికి, వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులు అందజేస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. ప్రతి పేదింటి కుటుంబానికి పెద్ద కొడుకుల వ్యవహరిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచ్ గుండెకారి రజిత శ్రీనివాస్, బైరి శ్రీనివాస్, ఏదుల ప్రమీల రమేష్, పోతు సుమలత రమణారెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

మరో ఏడాది ఉచిత రేషన్

నవతెలంగాణ-మల్హర్‌రావు

కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది. డిసెంబరు 2022 వరకు ఉచిత బియ్యం కొనసాగగా నేటి నుంచి కూడా ఉచితంగానే ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్లుగా తెలిసింది. ప్రతి యూనిట్‌కు 5కిలోలు ఇవ్వనుండగా రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా వ్యవహరిస్తే మరో 5 కిలోలు అంటే యూనిట్ కు 10 కిలోలు అందనున్నాయి. కోవిడ్ సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తొలుత యూనిట్ కు 12 కిలోలు చొప్పున ఆ తరువాత 10 కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేసిన విషయం విదితమే.

బ్లూటూత్ తో పేమెంట్....

ఇన్నాళ్లు ఎంఎల్ఎస్ పాయింట్ (మండల స్థాయి నిల్వ కేంద్రాలు) నుంచి రేషన్ దుకాణానికి బియ్యం సరఫరా జరిగేది. ఒక్కోసారి స్టేజ్ 1 నుంచి వచ్చిన బియ్యాన్ని నేరుగా దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. స్టేజ్1 గుత్తేదారు తక్కువ పరిమాణంలో బియ్యం పంపుతుండగా ఆ భారం డీలర్లపై పడుతుంది. ఇక పేమెంట్ చేసిన నామమాత్రపు చర్యలతో డీలర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో డీలర్ వారిగా పంపే రేషన్ బియ్యాన్ని ఇక బ్లూటూత్ ద్వారా పేమెంట్ చేయనున్నారు. రేషన్ దుకాణాల్లో తూకానికి ఈ-పాస్ మిషన్లు అనుసంధానం ఉన్నట్లే అదే తరహాలో తూకం వేయనుండగా కిలో కూడా తేడా రాదన్నది నిర్వివాదశం.

మండలంలో కార్డులు ఇలా.....

మొత్తం కార్డులు : 8,906
ఏఏఫ్ఎఫ్‌సీ కార్డులు : 1,385
ఏఫ్ఎన్‌సి కార్డులు : 7,521
యూనిట్లు : 24,709
రేషన్ దుకాణాలు : 19
నెలసరి బియ్యం సరఫరా : 3,99,035

బస్సు, బైక్ ఢీకొని ఒకరికి గాయాలు

నవవతెలంగాణ-నెక్కొండ

ఆర్టీసీ బస్సు, మోటర్ సైకిల్ ఎదురెదురుగా వస్తు ఢీ కొట్టిన ఘటన మండలంలోని పెద్ద కొర్పోల్ నుండి ఇంటికన్నె రైల్వేస్టేషన్‌కి వెళ్లే మార్గమధ్యంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.నెక్కొండ మండలంలోని పెద్ద కొర్పోల్ శివారు రేకులతండాకు చెందిన గిరిజన మహిళ బాదావత్ విజయ (35), బాధవత్ పులిసింగ్ హైదరాబాదులో వాచ్‌మెన్‌గా పని చేస్తుండేవారు. వారి సొంత స్వగహం అయినటువంటి రేకుల తండా కు ఈనెల 27న మంగళవారం దుర్గామాత పండుగ చేసుకోవడానికి వచ్చారు. పండుగ ముగిసిన అనంతరం తిరిగి వారి పని కోసమై హైదరాబాద్ కు వెళ్తుండగా శనివారం ఉదయం 7 గంటల ప్రాంతాన కేసముద్రం మండల పరిధిలో ఉన్న ఇంటికన్నె రైల్వే స్టేషన్ కు కాకతీయ ప్యాసింజర్ కోసం బైక్ మీద వెళ్తుండగా ఇంటికన్నె స్టేషన్ దగ్గరలో ఉన్న మార్గ మద్యంలో మూలమలుపు ఉండడంతో మహబూబాబాద్ డిపో కి సంబంధించిన ఆర్టీసీ బస్సు వేగంగా వస్తుండుగా ఎదురెదురుగా బస్సు బైకు ఢీ కొన్నాయి. బైక్ పై ఉన్న మహిళా బస్సు ముందు టైర్ కింద కుడి కాలు పడడంతో కాలు నుజ్జు నుజ్జు కాగా తీవ్ర గాయాలయ్యాయి. వారి తండావాసులు బాదావత్ విజయను హుటాహుటిన వరంగల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బాధిత కుటుంబానికి జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అరికిళ్ల ఐలయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబాన్ని శనివారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నగదు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం హుస్సేన్ పల్లి మాజీ సర్పంచ్ బాపూరావు, ప్రగతి సింగారం గ్రామ కరెంట్ ఆపరేటర్ మహమ్మద్ అబ్దుల్లా వివిధ కారణాలతో ఆస్పత్రులలో చికిత్స పొందుతుండగా వారిని సందర్శించి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-శాయంపేట

తమతో పాటు చదువుకున్న చిన్ననాటి మిత్రుడు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు 50 వేల నగదు అందజేసి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన భూతాల సురేష్ పత్తి, మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు చేస్తూ జీవనం సాగించేవాడు. వ్యాపార అభివద్ధి కోసం అప్పులు తెచ్చి వ్యాపారం చేయగా, వ్యాపారంలో నష్టం రావడంతో మానసికంగా బాధపడుతూ పురుగుల మందు తాగి ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న సురేష్ తో పాటు 1996-97 పదవ తరగతి చదివిన 59 మంది పూర్వ విద్యార్థులు సురేష్ కుటుంబాన్ని ఆదుకోవడానికి 50,000 నగదు జమ చేశారు. శనివారం వారు సందర్శించి సురేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సురేష్ భార్య రేణుక, కుమారులు మహేష్, మనోజలకు 50 వేల నగదు అందించి చేయూతనిచ్చారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాకాల తిరుపతి రెడ్డి, వంశీకష్ణ, జహీర్, అమరేందర్, వేణు, హరి, రవికుమార్, చంద్రమోహన్, సుధాకర్, శ్రీధర్, కిషన్ రెడ్డి, పరమాత్మ, వెంకటరమణ పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఎండిన మాను తొలగింపు



నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని తహసీ ల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఎండిపోయిన మానును శనివారం అధికారులకు ఎట్టకేలకు కొట్టి వేసి తొలగించారు. ఎండిన మా నుతో పొంచి ఉన్న ప్రమాదం అనే కథనాన్ని నవతెలంగాణలో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనానికి స్పందించిన అధికారులు శనివారం సిబ్బందితో ఎండిపోయిన మానును నరికి వేయించి తొలగించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బైరి నరేష్‌పై పిడి యాక్ట్ నమోదు చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

అయ్యప్ప స్వామిపై, హిందూ దేవతలను అవహేళన చేస్తూ మాట్లాడిన నాస్తికుడు బైరి నరేష్ పై పిడి యాక్ట్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వామి భక్తులు డిమైండ్ చేసారు. శనివారం ఆత్మకూర్ మండలంలోని గూడెప్పాడ్ సెంటర్లో జాతీయ రహదారి పై అడ్డంగా నిలుచొని బైరి నరేష్ కు వెతిరేకంగా నిరసన చేస్తూ దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. అనంతరం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో బైరి నరేష్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు శ్రవణ్ కుమార్,అయ్యప్ప స్వామి మలాదారులు మద్దతు దారులు పాల్గొన్నారు.

భూ దాతలను అభినందించిన ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ముస్త్యాల పల్లిలో నూతనంగా నిర్మించబోయే రామాలయానికి భూదానం చేసిన దాతలు పింగిలి సుగుణమ్మ-సుదర్శన్ రెడ్డి దంపతు లను స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అభినందించారు. గ్రామానికి తమవంతు కర్తవ్యంగా రామాలయానికి భూదానం చేసిన సుదర్శన్ రెడ్డి దంపతులను ఆదర్శంగా తీసుకొని గ్రామంలో ఉన్న శ్రీమంతులు గ్రామ అభివద్ధి లో భాగస్వాములవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొట్ల సంధ్య రవి, ఎంపీపీ మచ్చా అన సూర్య రవీందర్, జడ్పిటిసి కోడపాక సుమలత కరుణాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి, టిఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి ఘన సన్మానం



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ ప్రెస్ క్లబ్ జిల్లా ఎన్నికలలో అధ్యక్షులుగా ఘన విజయం సాధించిన పద్మశాలి ము ద్దు బిడ్డ వేముల నాగరాజు ను వరంగల్ ఉమ్మడి జిల్లా పోపా కార్యవర్గం శనివారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వారిని కలిసిశాలువలు, పూలమాలలు మరియు బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రంలో పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ రాష్ట్రసభ్యులు గోషికొండ సుధాకర్, జిల్లా అధ్యక్షులు పాము శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మెరుగు సుభాష్, కోశాధికారి బైరీ శ్యామ్ సభ్యులు చెన్నూరి రమేష్, ఆడెపు కిరణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-శాయంపేట

హైదరాబాదులోని ప్రగతి భవన్ ముట్టడికి కాంగ్రెస్ పార్టీ పిలుపునివ్వడంతో పోలీసులు ముందస్తుగా శనివారం తెల్లవారుజామున కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చింతల భాస్కర్, మారపల్లి రవీందర్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి రాజు, కట్టయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పై నిరసిస్తూ ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన యువజన కాంగ్రెస్ నాయకులను శని వారం తెల్లవారుజామున ఆత్మకూర్ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బయ్య తిరుపతి మాట్లాడారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కుక్కలరఘు,కుమార్,దామెరా రాజు, రాంబాబు, రాజకుమార్ తదితరులు ఉన్నారు.

రాజేశ్వర్ రావుకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ముస్త్యాల పల్లిలో అనారోగ్యంతో బాధపడు తున్న బిఆర్ఎస్ నాయకులు తిప్పారపు రాజేశ్వర్‌రావును ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావుతో ఎమ్మెల్యే మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పిటిసి కొడపాక సుమలత కరుణాకర్, మండల ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి, వైస్ ఎంపీపీ చందర్ కుమారస్వామి, గ్రామ సర్పంచ్ బొట్ల సంధ్యా రవి, మండల ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం టిపిసిసి రాష్ట్ర కమిటీలో ఎన్నికైన గీసుగొండ ఎంపిపి సౌజన్య, కూచన రవళి, కే.భారతి లకు హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో నాగపురి లలిత, తాళ్ళపల్లి మేరి, గాండ్ల స్రవంతి, స్వరూప, డోర్తి, మండల సంధ్య, భాగ్యలక్ష్మి, మౌనిక, అనిత, రాజ్యలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



బైరి నరేష్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం

అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారత నాస్తిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ పై పిడియాక్ట్ నమోదు చేయాలని, హిందూ సమాజాన్ని కించపరించెలా వాక్యాలు చేసిన నరేష్‌ను కఠినంగా శిక్షించాలని, అత్యంత పవిత్రమైనది అయ్యప్ప మాలధారణ సుమారు 40సంవత్సరాలుగా అయ్యప్ప మాల వేసుకుంటున్నా అయ్యప్ప స్వాములను కించపరచడం దారుణమని, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన నరేష్ పై పీడీ యాక్ట్, చట్ట పరమైన చర్య తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వాములు నరేష్ నాయక్, మంగీలాల్ నాయక్, రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం మండల కార్యవర్గ సమావేశం

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలి

ఎస్టీయూ మండల అధ్యక్షులు మంచర్లటవి వీరభద్రం

నవతెలంగాణ-ములుగు

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని ఎస్టియు ఎటునాగారం మండల అధ్యక్షులు మంచర్లటవి వీరభద్రం డిమాండ్ చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టియు టీఎస్ మండల కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరభద్రం మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల యొక్క వివిధ సర్వీస్ సమస్యల పరిష్కారాల పై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో మంచర్ల టవివీరభద్రం మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలలో నెలకొని ఉన్న ఉపాధ్యాయినిలకు గల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్, సరెండర్, జిపియఫ్ తదితర పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లింపులు చేయడం ప్రభుత్వ భాద్యత అని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల వారి కుటుంబ సభ్యుల అత్యవసర అనారోగ్య సమస్యలకు తీసుకున్న వైద్య చికిత్సలకు సంబంధించిన పెండింగ్ మెడికల్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాల వారిగా బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, గిరిజన పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కారించాలని అవసరం, అర్హత ఉన్న ఆవాస ప్రాంతాలలో గిరిజన ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా అమలు పరిచిన జిఓ 317 వలన తీవ్రంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు తమ తమ సొంత జిల్లాలకు బదిలీ అవకాశం కల్పించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగయిన పాఠ్యబోధన చేసేందుకు భోధనోపకరణాల తయారీకి టిఎల్ఎం గ్రాంట్స్ విడుదల చేయాలని ఎస్టియు సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు మండల అసోసియేట్ అధ్యక్షులు అడప రాజేందర్,జిల్లా నాయకులు ఉపాధ్యాయులు ఉట్నూరు రాంబాబు, సారికి బంగారునాయుడు, కోడూరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు : జడ్పీ చైర్మన్ జగదీశ్వర్

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా వాసులకు ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీశ్వర్ శనివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ 2023వ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు.కెసిఆర్ అందించే సంక్షేమ పథకాలు ప్రతి పౌరునికి చేరుతూ నూతన సంవత్సరం నూతన ఆలోచనలతో ప్రతి ఒక్కరూ అభివృద్ధి లోకి రావాలని, అందరి ఆకాంక్షలు నెరవేరాలని తాను ఆకాంక్షిసున్నట్టు ఆయన తెలిపారు.

గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరు బేష్

ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ-ములుగు

ములుగు గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య అభినందనలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ బండారి నిర్మల అధ్యక్షతన నిర్వహించిన గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వారికి గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకమండలి, సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరును మెరుగ్గా ఉందని సిబ్బంది ఆరోగ్యాలను కాపాడుకుంటూ పంచాయతీ అభివృద్ధిలో కృషి చేయాలని ఆయన అన్నారు.

గ్రామ పంచాయతీడంపింగ్ యార్డ్ కోసం అదనంగా స్థల సేకరణ చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కలెక్టర్ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి సహా పంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె.వెంకయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి దేవరాజ్, మండల అభివృద్ధి అధికారి ఇక్బాల్, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్,గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వంగసుమలత, పాలకమండలి సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ప్రజలకు 2023 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు

2023 నూతన సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభతరుణంలో జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య నూతన సంవత్సర శుభాకాంక్షలు శనివారం తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లాలోని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా, ఆర్థికంగా జీవించాలని ఆకాంక్షించారు.కొత్త సంవత్సరంలో కొత్త ఆశయాలతో, లక్ష్య సాధనతో జిల్లాను ముందుకు తీసుకువెళ్లాలని కలెక్టర్ ప్రకటనలో అధికారులను కోరారు.

విద్యార్థులు పుస్తక పఠన అవశ్యకతపై అవగాహన పెంచుకోవాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్

నవతెలంగాణ-ములుగు

విద్యార్థులు పుస్తకాలు, రచనలు గ్రంథాలయాలు వాటి ఆవశ్యకతపై అవగాహన పెంచుకోవాలని జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాసంస్థలో విద్యార్థులను కలిసి కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి, ఇతర అధ్యాపక బృందంతో విద్యార్థిని విద్యార్థులతో కళాశాలలో ఉన్న లైబ్రరీని, పుస్తకాలను శనివారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ముచ్చటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకునే విద్యార్థిని విద్యార్థులు తరగతి గదుల్లో ఉండే పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు చదవడం కాకుండా సమాజం మీద అవగాహన కోసం ఎందరో మహనీయుల జీవిత చరిత్రలను సైతం తెలుసుకునే విధంగా గ్రంథాలయాల్లో ఉండే రచనలు ఉన్నాయని అన్నారు.విద్యార్థులు ప్రతి రోజు సబ్జెక్టుల వారీగా పుస్తకాలు చదువుకుంటూ ఉద్యోగాలకు ప్రిపరేషన్ అయ్యే విధంగా లైబ్రరీలో ఉండే పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ ఎంతగానో ఉపయోగపడతాయని గ్రంథాలయంలో ఉండే అన్ని పుస్తకాలు స్టడీ మెటీరియల్ చదవడం వల్లన విద్యార్థులకు పోటీ పరీక్షలను సైతం రాణించి విజయం సాధించవచ్చు అని అందుకు లైబ్రరీలో ఉండే అన్ని రకాల మహనీయుల జీవిత చరిత్రలు, రచనలు, దినపత్రికలు, స్టడీ మెటీరియల్, గ్రూప్-1 గ్రూప్-2, ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ప్రిపరేషన్ అభ్యర్థులకు గ్రంథాలయలో అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. అంతే కాకుండా పలు రకాల పుస్తకాలు, రచనలు చదవడం వల్ల కూడా విద్యార్థులకు ఎంతో మేధస్సు వస్తుంది అని అని అన్నారు. కాబట్టి జిల్లాలో అందుబాటులో ఉన్న గ్రంథాలయాలను ఉపయోగించుకొని చదువులో అనేకంశాలలో రాణించాలని విద్యార్థులకు, కళాశాల అధ్యాపక బృందాన్నీకి తెలిపారు.అనంతరం కళాశాల అధ్యాపక బృందానికి విద్యార్థిని విద్యార్థులకు మరియు ఇతర సిబ్బందికి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వెంకట్ రెడ్డి, సంజయ్ కుమార్, సుధాకర్, అభిషేక్, కళావతి, మౌనిక, నరేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





బైరి నరేష్‌ను అరెస్టు చేయాలని ధర్నా



నవతెలంగాణ-పాలకుర్తి

అయ్యప్ప భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తూ అయ్యప్ప భక్తులు శనివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప సేవాసమితి గౌరవాధ్యక్షుడు దేవగిరి. రామన్న శర్మ మాట్లాడుతూ శివుడు, విష్ణువు, అయ్యప్ప, హిందూ దేవుళ్ళ పై అనుచితల వ్యాఖ్యలు చేసినందుకు బైరి నరేష్ పై పిడి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఎవరు ఇలాంటి వ్యాఖ్యలు చేసినా వారికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.అనంతరం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తాళ్ళ శ్రీకాంత్‌ని కలిసి బైరి.నరేష్ పై పిడి యాక్ట్ నమోదు చేయాలని పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు బజ్జూరి వేణుగోపాల్, దేవగిరి సునీల్ శర్మ, రెపాల అశోక్, బీజేపీ మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, పెనుగొండ సోమేశ్వర్, హిందూ అఖిల భారత హిందూ భక్త పరిరక్షణ మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు దుంపల సంపత్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు శిల చంద్రశేఖర్, రాపాక రమేష్, పన్నీరు సారంగపాణి, కాటబత్తిని రమేష్, అనిల్, మహేష్, ఉదయ్, నగేష్, అయ్యప్ప స్వాములు ఉపేందర్, గర్వందుల మల్లేష్, హరీష్, సోమ సత్తి, రమేష్, ప్రశాంత్, మహేష్, శ్రవణ్, నిఖిల్, సాగర్, మధు తదితరులు పాల్గొన్నారు.

బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలి

అయ్యప్ప స్వాములు



నవతెలంగాణ-గోవిందరావుపేట

హిందూ మతాన్ని ప్రధానంగా అయ్యప్ప స్వాములను కించపరుస్తూ బైరి నరేష్ చేసిన వ్యాఖ్యలను మండల అయ్యప్ప స్వాములు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లుస్వాములు తెలిపారు. శనివారం మండల కేంద్రంతో పాటు చల్వాయి పసర గ్రామాల్లో 163 వ జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమాలను అయ్యప్ప స్వాములు స్థానికుల మద్దతుతో నిర్వహించారు.అయ్యప్పస్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ పై పిడి యాక్ట్ కేస్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. చల్వాయి గ్రామంలో నేషనల్ హైవే పై నిరసన తెలిపి బైరి నరేష్‌ని చెప్పులతో కొట్టి దిష్టిబొమ్మను తగలబెట్టడం జరిగింది. ఏ వ్యక్తి అయినా సరే తన మతాన్ని తన దైవాన్ని ఘనంగా గొప్పగా చెప్పుకునే హక్కు ఉంది కానీ ఎదుటివారి కులాన్ని కానీ మతాన్ని కానీ దైవాన్ని కానీ కించపరుస్తూ మాట్లాడే హక్కు లేదని ఇతరుల మనోభావాలు దెబ్బతనే విధంగా ఎవరు మాట్లాడకూడదని అన్నారు. ఇలాంటి పరిస్థితి ముందు ముందు పునరావృతం కాకుండా అధికారులు పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా స్వాములు కోరారు. ఈ కార్యక్రమంలో చల్వాయి గోవిందరావుపేట పసరా భక్త జనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ యూత్ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం పిలుపునిచ్చింది. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పోరిక సాయి శంకర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాలని తెలపగా యూత్ కాంగ్రెస్ మహబూబాబాద్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ అల్లం గణేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ముజీబ్ అక్తర్, కేసముద్రం మండల యువజన కాంగ్రెస్ నాయకులను తెల్లవారుజామున 4 గంటలకు ముందస్తు అరెస్టు చేసి కేసముద్రం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, దన్నసరి సింగల్ విండో బ్యాంక్ వైస్ అల్లం నాగేశ్వరరావు, దన్నసరి ఉప-సర్పంచ్ బానోత్ వెంకన్న, వార్డు సభ్యుడు సుధాకర్ ఎస్.ఐ రమేష్‌బాబుతో మాట్లాడి సొంత పూచీకత్తు పై మధ్యాహ్నం12 గంటలకు విడుదల చేశారు. ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల నియామకాల అవకతవకలపై ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరింపచేసి ప్రశ్నాపత్రంలో తప్పుగా వచ్చిన 11 ప్రశ్నలకు మార్కులు కలుపుతూ లాంగ్ జంపు ఈవెంట్స్ పాత పద్ధతిలోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో యువజన కాంగ్రెస్ నాయకులు కోదండ పాణి, ఎండి సమీర్, బానోత్ రాకేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

చిన్నగూడూరు : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు ప్రగతి భవనం ముట్టడి కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా శనివారం పోలీసులు కాంగ్రెస్ మండల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన వాళ్లలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని నాగేష్, ఆదాం, మండల యూత్ అధ్యక్షులు దుండి వెంకన్న, మండల కార్యదర్శి పట్ల కిరణ్, దాసరి శ్రీనివాస్ అరెస్టు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన ప్రజల పక్షాన పోరాటం ఆగదని అన్నారు.

యువజన నాయకులు ముందస్తు అరెస్ట్

జఫర్‌గడ్ : తెలంగాణా రాష్ట్రంలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్లో జరుగుతున్న అవకతవకతలపై తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి గారి పిలుపు నేటి ఛలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా జాఫర్‌గడ్ మండల యువజన కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు.

ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లితాటికాయల రాజేందర్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రశ్నించే గొంతుకులను మూసి వేయించే పద్ధతిని ఈ రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని,ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అరెస్టులు చేయడం మానేసి ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారు మండల కాంగ్రెస్ నాయకులు నంచర్ల యాదగిరి, యువజన నాయకులు భాషబోయిన అనీల్ ఉన్నారు.

యువతను వంచిస్తున్న ఈ ప్రభుత్వ పతనం తప్పదు...

రాష్ట్ర కిసాన్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్

బచ్చన్నపేట : యువత జీవితాలతో ఆడుకుంటున్న ఈ కచరా ప్రభుత్వ పతనం ఖాయమని రాష్ట్ర కిసాన్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డిలు అన్నారు. శనివారం యువత జీవితాలతో ఆడుకుంటున్న ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి వెళ్తున్న మమ్ములను బచ్చన్నపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు అవకతవకల వల్ల యువత జీవితాలతో ఆడుకుంటున్న ఈ కచరా ప్రభుత్వ పతనం ఖాయమని హెచ్చరించార్ను. నిరంకుశ కేసీఆర్ ప్రభుత్వం యువతతో ఆటలాడుకుంటూ ఉద్యోగాల పేరిట అప్లికేషన్ ఫీజులని లక్షల రూపాయలు యువత దగ్గర దోచుకొని ఈవెంట్స్ పేరుతో రన్నింగ్, లాంగ్ జంప్, షాట్ రన్నింగ్, ఈవెంట్స్ పేరుతో మోసానికి తెగించి ఎన్నడూలేని విధంగా యువతతో ఆడుకుంటున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు యువత ముందుండలనే ఉద్దేశంతో హైదరాబాద్ కు వెళ్తున్న తరుణంలో ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాబోయే రోజుల్లో యువత ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎదిరించి పోరాడాలని నాయకులు అన్నారు. అరెస్టు అయిన వారిలో, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్ కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ మండల పార్టీ అధ్యక్షులు పంచ వెంకట్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు మహాత్మ చారి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాస్, ఎంపీటీసీ వన్ పుష్ప, బాలకిషన్ గౌడ్, ఎంపీటీసీ అల్వాల రాధా ఎల్లయ్య, దాచపల్లి రాజయ్య, లక్కర్సు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన జనగామ పోలీసులు

జనగామ : పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు చేసిన తప్పులకు నిరసనగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంకు వెళ్లకుండా జనగామ యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం వేకువ జామున వారి వారి ఇండ్లకు వెళ్లి పోలీస్ స్టేషన్ కు యువజన కాంగ్రెస్ నాయకులను తరలించారు. అరెస్టు అయినావారిలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగజి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్,జనగామ మున్సిపల్ కౌన్సిలర్‌లు గదేపాక రాం చందర్, రామగాళ్ల విజయ్, నాయకులు బాల్దె ఆంజనేయులు, ఎన్ఎస్‌యుఐ జనగామ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతిష్, నాయకులు చింతకింది నరేశ్, సౌద మహేష్, మాదురి రాజు, పులిగిల్ల శివ, బెజడి హరీష్ తదితరులు ఉన్నారు.

సునీతారావు హౌజ్ అరెస్టు ఖండించిన బడికె ఇందిర

జనగామ కలెక్టరేట్ : మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావును హౌస్అరెస్టు చేయ డాన్ని జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు బడికే ఇందిర శనివారం ఒక ప్రకట నలో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజ ల హక్కులను కాలరాసే అధికారం ఈ ప్రభు త్వానికి లేదని ఆమె విమర్శించారు. ప్రతిపక్ష నేతల ఇండ్ల పైకి పోలీసులను పంపించడం దురదృష్టకరమని, రాష్ట్ర ప్రజల కోసం ముందుకు వచ్చి పని చేస్తుంటే ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం దుకాణాలు రాత్రి 10 గంటల వరకే ఉండాలని కోర్టు చెబు తుండగా ప్రభుత్వం మాత్రం ఒంటిగంట వరకు తెరిచి ఉండాలని చెప్పడం చాలా దారుణమని, మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడు సునీత ఇంటికి వచ్చిన నిర్బంధించడం ప్రభుత్వం చేస్తున్న తప్పని పేర్కొన్నారు.













హెల్మెట్ ధరించండి...

ప్రాణాలు కాపాడుకోండి....

జోహార్ ఇంగ్లీష్ మీడియంలో అవగాహన సదస్సు

నవతెలంగాణ-వెంకటాపూర్

వాహనదారులు హెల్మెంట్ ధరించి రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడుకోవాలని స్థానిక ఎస్సై తాజుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని జోహార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వైజ్ఞానిక పరిశోధన మరియు రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు విజ్ఞాన పరిశోధన మరియు రోడ్డు భద్రతపై పాఠశాల విద్యార్థులు చేపట్టిన పరిశోధనాలను ఆయన పరిశీలించారు అనంతరం విద్యార్థులను అభినందించారు ద్విచక్ర వాహనాలు పై ప్రయాణాలు చేసే వాహనదారులు తలకు హెల్మెట్ ధరించి మరియు మద్యం సేవించకుండా రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించి ప్రయాణాలు చేపట్టాలని కోరారు అతివేగంగా వెళ్లి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకొని కుటుంబ సభ్యులను రోడ్డుపాలు చేయవద్దని తెలిపారు. అనంతరం సదస్సులో నిర్వహించిన పరిశోధనలో విద్యార్థులకు బహుమతులు అందించారు. మెడల్ విజేత ఎండి జీయనస్రిన్, రెండో బహుమతి ఎండి అజీయ నస్రిన్, మూడో బహుమతి మూడో బహుమతి మంద తన్మయంలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

